విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



# మనవార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:202 | volume: 1, Issue:202 | గురువారం 19 ఫిబ్రవరి 2026 పేజీలు : 8 వెల : 3.00


## సెర్బియా అధ్యక్షుడితో ప్రధాని సమావేశం



**-రక్షణ, తయారీ, మౌలిక వసతులపై చర్చలు....**

**-ద్వైపాక్షిక సంబంధాలకు మరింత ఊతం....**

**న్యూఢిల్లీ:** ఇండియా కృత్రిమ మేధస్సు ప్రభావ శిఖరాగ్ర సమావేశం సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ సెర్బియా అధ్యక్షుడు అలెక్సాండర్ వుచిచ్తో సమావేశమయ్యారు. సమావేశం పక్క కార్యక్రమాల సందర్భంలో జరిగిన ఈ భేటీ ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి దోహదపడనుంది. ఈ సందర్భంగా రక్షణ, తయారీ రంగం, డిజిటల్ ప్రజా మౌలిక వసతులు, ఎరువులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి విభిన్న రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించుకునే మార్గాలపై చర్చించారు. పరస్పర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కొత్త అవకాశాలను అన్వేషించాలనే అంశంపై ఇరువురు నాయకులు అభిప్రాయపడ్డారు. భారత్ మరియు సెర్బియా దేశాలు ఎన్నో సంవత్సరాలుగా సన్నిహితంగా కలిసి పనిచేస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. పరస్పర విశ్వాసం, సహకారం ద్వైపాక్షిక సంబంధాలకు బలాన్నిస్తున్నాయని తెలిపారు. భవిష్యత్తులో ఈ సంబంధాలు మరింత వేగంగా పురోగమిస్తాయన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. అంతర్జాతీయ వేదికపై ఇలాంటి సమావేశాలు దేశాల మధ్య సహకారాన్ని మరింతగా పెంపొందిస్తాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసే దిశగా ఈ భేటీ కీలకంగా మారనుంది.

## బాల్క సుమన్ అరెస్ట్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు



**హైదరాబాద్:** బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి. రామారావు తీవ్రస్థాయిలో స్పందించారు. ఇది పూర్తిగా అక్రమ అరెస్ట్ అని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు. మంచిర్యాల జిల్లాలోని క్యాతన్‌పల్లి మున్సిపాలిటీని అడ్డదారుల్లో కైవసం చేసుకోవాలనే ఉద్దేశంతోనే ఈ కుట్రకు తెరలేపారని ఆరోపించారు. బీఆర్ఎస్‌కు స్పష్టమైన మెజారిటీ ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ కలిసి దౌర్జన్యంగా దాన్ని చేజిక్కించుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. ఈ కుట్రలో భాగంగానే సుమన్‌పై అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేయించారని పేర్కొన్నారు. ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యలకు వ్యతిరేకంగా క్యాతన్‌పల్లి ప్రజలు బంద్ పాటించినా ప్రభుత్వం స్పందించలేదని కేటీఆర్ అన్నారు. కొందరు పోలీసు అధికారులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తమ వైఖరి మార్చుకోకపోతే భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని, అప్పటికి కాంగ్రెస్ నేతలు చేసిన చర్యలకు సమాధానం చెప్పాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు. అక్రమ కేసులో అరెస్ట్ చేసిన బాల్క సుమన్‌ను ప్రభుత్వం తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని బీఆర్ఎస్ తరఫున డిమాండ్ చేశారు.

## హైదరాబాద్‌ను గ్రీన్ నెట్ జీరో సేవల హబ్‌గా అభివృద్ధి చేస్తాం



**ముంబై:** తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్‌ను గ్రీన్, నెట్ జీరో సేవల కేంద్రంగా అభివృద్ధి చేసి సుస్థిర పట్టణాభివృద్ధిలో హైదరాబాద్‌ను దేశానికి నమూనాగా నిలబెడతామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. ముంబై క్లైమెట్ వీక్ సదస్సులో పాల్గొన్న ఆయన, వాతావరణ మార్పు నుంచి వాతావరణ అత్యవసర పరిస్థితికి ప్రపంచం చేరుకుందని పేర్కొంటూ తక్షణ చర్యలు అవసరమని పిలుపునిచ్చారు.తెలంగాణ రైజింగ్ దృష్టిలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను రెండు వందల బిలియన్ డాలర్ల స్థాయి నుంచి రెండు వేల ముప్పై నాలుగుకు ఒక ట్రిలియన్ డాలర్లకు, రెండు వేల నలభై ఏడు నాటికి మూడు ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లే లక్ష్యాన్ని వెల్లడించారు. నెట్ జీరో సాధన కోసం క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు జోన్ వ్యూహాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ చుట్టూ ఉన్న ఔటర్ రింగ్ రోడ్ పరిధిని క్యూర్‌గా ప్రకటించి, కాలుష్య కారక పరిశ్రమలు లేకుండా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.ప్రధాన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు గ్రీన్ ఎనర్జీతో అనుసంధానం అవుతాయని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రైలు, ఎక్స్‌ప్రెస్ మార్గాలు, డ్రై పోర్టులు, కొత్త విమానాశ్రయ సదుపాయాలు, భరత్ ఫ్యూచర్ సిటీ, మూసి రివర్ ఫ్రంట్, సరస్సుల పునరుద్ధరణ, వరద నియంత్రణ వంటి ప్రాజెక్టులు సుస్థిరతకు ప్రాధాన్యం ఇస్తాయని వివరించారు. రాష్ట్రంలో గరిష్ట విద్యుత్ డిమాండ్ ముప్పై నాలుగు వేల మెగావాట్లకు చేరుతుందని అంచనా వేస్తున్నామని, ఇందులో దాదాపు పావు వంతు గ్రీన్ ఎనర్జీ నుంచే వస్తోందని తెలిపారు. ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, విద్య, నైపుణ్యాలు, శక్తి, ఉపాధి, వ్యవస్థాపకత మధ్య సమతుల్యత సాధిస్తూ తెలంగాణను సుస్థిర అభివృద్ధి నమూనాగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## నామకరణ మహోత్సవానికి హాజరైన మంత్రి దామోదర్ రాజనర్సింహ



**జహీరాబాద్:** తన వ్యక్తిగత సహాయకుడు శ్రీధర్ నాగలక్ష్మి దంపతుల కుమార్తె నామకరణ మహోత్సవానికి రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరయ్యారు. జహీరాబాద్‌లోని పద్మశాలి భవనంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీధర్ దంపతులకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. పాపకు తన్విక అని పేరు పెట్టిన సందర్భంగా ఆమెను ఎత్తుకుని లాలించారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు.కార్యక్రమం సందర్భంగా శ్రీధర్ కుటుంబ సభ్యులతో మంత్రి కాసేపు సరదాగా గడిపారు. చిన్నారికి ఆశీస్సులు అందజేసి సుభిక్షమైన భవిష్యత్తు కలగాలని ఆకాంక్షించారు. వేడుకలో బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. మంత్రి హాజరుతో కార్యక్రమం మరింత ప్రత్యేకత సంతరించుకుంది.

## విడాకుల పగతో మాజీ భార్య హత్య




**హైదరాబాద్:** నగరంలో మరో సంచలన ఘటన చోటుచేసుకుంది. విడాకులు ఇచ్చిందన్న కారణంతో ఒక వ్యక్తి తన మాజీ భార్యను కిరాతకంగా హతమార్చిన సంఘటన వనస్థలిపురం ప్రాంతంలో వెలుగులోకి వచ్చింది. గ్రీన్ సిటీ కాలనీలోని ఓ అపార్టుమెంట్‌లో ఈ దారుణం జరగడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సునీత అనే మహిళకు గతంలో మహేశ్‌తో వివాహం జరిగింది. దాంపత్య జీవితంలో మనస్పర్థలు తలెత్తడంతో ఇరువురు విడిపోయారు. ఏడాది క్రితం సునీత అధికారికంగా విడాకులు తీసుకుని, అనంతరం మరో వ్యక్తిని వివాహం చేసుకుని అదే కాలనీలో నివసిస్తోంది. ఈ విషయాన్ని జీర్ణించుకోలేక మహేశ్ ఆమెపై పగ పెంచుకున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో మహేశ్ కత్తులు, పెట్రోల్ డబ్బాతో సునీత నివాసానికి చేరుకుని ఇంట్లోకి చొరబడ్డాడు. ఆమెపై దాడి చేసి హత్య చేశాడు. ఇంట్లోకి ఎవరైనా వస్తే పెట్రోల్ పోసి నిప్పంటిస్తానని బెదిరించడంతో అపార్టుమెంట్ వాసులు భయంతో వణికిపోయారు. ఘటన సమయంలో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.ఘటన అనంతరం పరారయ్యేందుకు ప్రయత్నించిన మహేశ్‌ను అప్రమత్తమైన స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో ప్రాంతంలో విషాద వాతావరణం నెలకొంది.

## రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల




**న్యూఢిల్లీ:** త్వరలో ఖాళీ కానున్న రాజ్యసభ స్థానాలకు సంబంధించి భారత ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. పది రాష్ట్రాల్లోని మొత్తం ముప్పై ఏడు స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది. మార్చి పదహారు తేదీన పోలింగ్ జరగనుండగా, అదే రోజు సాయంత్రం ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు ప్రెస్ నోట్‌లో పేర్కొంది.మహారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు, పశ్చిమ బంగాల్, అసోం, బిహార్, ఛత్తీస్‌గఢ్, హరియాణా, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఈ ఎన్నికలు జరుగనున్నాయి. బ్యాలెట్ పత్రంలో ప్రాధాన్యతలను గుర్తించేందుకు రిటర్నింగ్ అధికారి అందించే ప్రత్యేక ఊదా రంగు స్కెచ్ పెన్ మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేసింది. ఇతర పెన్నులు వాడరాదని కఠిన ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికలు పారదర్శకంగా జరిగేందుకు ప్రత్యేక పరిశీలకులను నియమించనున్నట్లు తెలిపింది. ప్రతి దశలో నిఘా చర్యలు చేపట్టాలని సూచించింది. ఇదే సమయంలో తమిళనాడు, పశ్చిమ బంగాల్, కేరళ, అసోం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలను ఏప్రిల్‌లో నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. సంబంధిత రాష్ట్రాల్లో ఈవీఎం, వీవీప్యాట్ వినియోగంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ నేతృత్వంలో ఏర్పాట్లపై సమీక్షలు కొనసాగుతున్నాయి. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

# మన వార్త ఎఫెక్ట్ 24 గంటల్లో చేతిపంపు రిపేర్



**కొడిమ్యాల : ఫిబ్రవరి 18 మన వార్త ప్రతినిధి** కొడిమ్యాల లో గత కొంతకాలంగా వెయిల మంది దాహార్తిని తీర్చిన అంగడి బజార్ గ్రామ పంచాయతీ ముందు గల బోరుబావి నిరూపయోగంగా శిథిలావస్థ లో వున్నా చేతి పంపును మంగళవారం ప్రచురించిన మన వార్త ప్రచురితం అయిన 24 గంటల్లో బుధవారం రిపేర్ చేయించిన ఉపసర్పంచ్ గుర్రం నర్సయ్య హర్షం వ్యక్తం చేసిన కాలనీ వాసులు మన వార్త పత్రిక కు కృతజ్ఞతలు తెలిపారు

## నవ వధువుకు పుస్తె మట్టెలు అందజేసిన కౌన్సిలర్ గోలి మమతా సంతోష్



**గజ్వేల్ ఫిబ్రవరి 18 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ రెండవ వార్డ్ కౌన్సిలర్ గోలి మమత సంతోష్ ఆధ్వర్యంలో బుధవారం కొల్గుర్ గ్రామానికి చెందిన నవవధువు కావ్య వివాహానికి పుస్తె మట్టెలు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సేవ చేయడంలో తృప్తి ఉంటుందని గతంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఇప్పుడు కూడా సమాజ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు ఈ కార్యక్రమంలో కోల్గూర్ సర్పంచ్ జ్యోతి స్వామి, పురం ఆంజనేయులు,గణేష్, సాకేత్,బాలరాజు, తదితరులు పాల్గొన్నారు

# కొండాపూర్ గ్రామంలో గ్రామసభ




**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) ఫిబ్రవరి 18** సిరికొండ మండలం కొండాపూర్ గ్రామంలో ఈరోజు గ్రామసభను నిర్వహించారు. సర్పంచ్ మనస శ్రీధర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉప సర్పంచ్ నాగుల రాజేశ్వర్ గౌడ్, గ్రామ కార్యదర్శి ప్రశాంత్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలుపై చర్చించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. గ్రామ ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

## ఘనంగా శివపార్వతుల కళ్యాణం హాజరైన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి...



**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 18 ( మన వార్త ప్రతినిధి )** చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయం 55వ వార్షికోత్సవ వేడుకలు నాలుగు రోజులుగా బ్రహ్మాండంగా అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి, నేడు శివపార్వతుల కళ్యాణం ఘనంగా అంగరంగ వైభవంగా కనుల పండువగ నిర్వహించారు, స్వామివారి కల్యాణ ఉత్సవానికి మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి హాజరయ్యారు, స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్ ఆలయ పూజారి ప్రసాద్ స్వాగతం పలికారు, సోమేశ్వరాలయంలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించే మొక్కులు చెల్లించుకున్నారు, అనంతరం కళ్యాణోత్సవం, అన్నదాన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నరు, స్థానిక తహశీల్దార్ తోపాటు రెవెన్యూ అధికారులు స్వామివారి కళ్యాణం లో పాల్గొన్నారు, ఉదయం హోమం స్వామి వారి కళ్యాణం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, నేడు నిర్వహించిన కళ్యాణోత్సవంలో చిన్న శంకరంపేట వర్తక సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా గౌడ సంఘం ఆధ్వర్యంలో విద్యుత్ అలంకరణ ఏర్పాటు చేశారు, అనంతరం మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి స్థానిక తహసిల్దార్ మాలతీ లతో పాటు దాతలను శాలువా మెమెంటలతో సన్మానించారు, మహిళలు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ సోమేశ్వర స్వామి దేవాలయం ఉత్సవాలు చాలా బ్రహ్మాండంగా కొనసాగుతున్నాయని దేవాలయ అభివృద్ధి కోసం ఎండోమెంట్ ద్వారా నిధులు కేటాయించడం జరిగిందనీ, కొన్ని కారణాల వల్ల ఆ పనులు చేయలేకపోయామని దేవాలయ అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని నూతనంగా ఎన్నికైన పాలకవర్గం దేవాలయ అభివృద్ధికి, గ్రామ అభివృద్ధికి, పాటుపడాలని ఆమె తెలిపారు, సోమేశ్వర స్వామి కృప కటాక్షాలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా కూడా సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని ఆమె స్వామి వారిని కోరుకున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్ ఉపసర్పంచ్ భానుప్రసాద్, పాలకవర్గ సభ్యులతోపాటు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజు, కుమార్ గౌడ్, లక్ష్మారెడ్డి, సత్యనారాయణరెడ్డి, రమేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ఏమ శ్రీనివాస్, చంద్రం, తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివితేనే బంగారు భవిష్యత్తు...

**-రామాయంపేట ఎస్సై బాలరాజు....**

**రామాయంపేట ఫిబ్రవరి 18 ( మన వార్త ప్రతినిధి)** విద్యార్థులు కష్టపడి చదివితేనే బంగారు భవిష్యత్తు ఉంటుందని రామాయంపేట ఎస్సై బాలరాజు చెప్పారు. బుధవారం రామాయంపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకొని కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని చెప్పారు. చెడు అలవాట్లకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని, చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని ఆయన సూచించారు. మంచి విద్యార్థులతో స్నేహం పెంచుకోవాలని ఆయన తెలిపారు. నేటి సమాజంలో ఎంతో మంది విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇంటర్మీడియట్ దశ విద్యార్థులకు ఎంతో కీలకమన్నారు. ప్రతి సబ్జెక్టు పై పూర్తి అవగాహన కల్పించుకొని మంచి ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఉన్నత లక్ష్యంతో ముందుకు పోతే ఏదైనా సాధించవచ్చని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రథమ సంవత్సరంలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ చేతుల మీదుగా నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ హిమజ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ మల్లేశం, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఉప దేవాలయానికి చేరుకున్న శ్రీరామలింగేశ్వర స్వామి



**నిజామాబాద్ జిల్లా సిరికొండ ( మన వార్త) ఫిబ్రవరి 18** సిరికొండ మండలం నుండి ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న అడవి ప్రాంతంలో శ్రీ లొంక రామలింగేశ్వర స్వామివారి మూడు రోజుల జాతర మహోత్సవలు ముగియగా, మంగళవారం రాత్రి సుమారు 11.30 గంటల సమయంలో స్వామివారు తిరిగి ఉత్సవాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు స్వామివారిని పల్లకీలో ఊరేగింపు చేసుకుంటూ ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రతేక మంగళహారతులు మధ్య స్వామివారిని గర్భగుడిలో ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. జాతర ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించగా, హర హర మహాదేవ్ అంటు భక్తిలో మునిగిపోయారు.

# రామాయంపేట అభివృద్ధికి సహకరించాలి...



**-మున్సిపల్ చైర్మన్ లావణ్య నాగరాజు గుప్తా ...**

**రామాయంపేట ఫిబ్రవరి 18 ( మన వార్త ప్రతినిధి)** రామాయంపేట మున్సిపల్ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన గజవాడ లావణ్య నాగరాజు దంపతులు బుధవారం స్థానిక తహసిల్దార్ రజనీకుమారి ని మర్యాదపూర్వకంగా బుధవారం కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామాయంపేట మున్సిపల్ అభివృద్ధి సహకరించాలని కోరారు రామాయంపేటలో నెలకొన్న సమస్యలపై తహశీల్దార్ రజనీకుమారితో చర్చించారు, ఎన్నికల సమయంలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను ఒక్కొక్కటిగా తప్పకుండా నెరవేర్చడం జరుగుతుందని రామాయంపేట మున్సిపల్ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ సహకారంతో రామాయంపేట మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని అన్నారు,

## రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు రామారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపిక




**రాయపోల్ ఫిబ్రవరి 18( మన వార్త)**సీఎం కప్ రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు రామారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ముంతాజ్ బి, జమీర్ లు ఎంపిక కావడం పట్ల మండల విద్యాధికారి ఎస్ రాజగోపాల్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు . రామారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సీఎం కప్ రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపిక కావడం ఎంతో గౌరవం అన్నారు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజ్ఞాపూర్ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన టోర్నమెంట్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన రామారం పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి సీఎం కప్ నెట్ బాల్ పోటీలకు రామారం పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం ఎంతో గర్వకారణం అని అన్నారు. రాయపోల్ మండల జట్టు తరపున అద్భుత ఆటతీరు కనబరిచి రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు మండలానికి గర్వకారణం అన్నారు . విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో కృషి చేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. శిక్షణ అందించిన వ్యాయామఉపాధ్యాయ లు రవికుమార్ ,పాఠశాల ఉపాధ్యాయులు రాజా మహేంద్ర రెడ్డి, శ్రీరాములు, వేణుగోపాల్ రెడ్డి, యాదగిరి ,వేణుగోపాల్ రెడ్డి, సంపత్ ,జ్యోతిలక్ష్మి, చందు, భాస్కర్, సీనియర్ క్రీడాకారులు గ్రామ ప్రజలు విద్యార్థులను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## రంజాన్ సందర్భంగా మసీదుల వద్ద సకల వసతులు కల్పించాలి...



**-సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ...**

**-మత సామరస్యానికి ప్రతీక గా జిల్లాను నిలపాలి...**

**-జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు...**


**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18** పవిత్ర రంజాన్ మాసం ప్రారంభ మవుతున్నందున జిల్లాలోని మసీదులు , వద్ద అన్ని మౌలిక వసతులు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం రోజు మినీ మీటింగ్ హాలులో రంజాన్ మాసం పురస్కరించుకొని శాంతి సంఘ సమావేశం జిల్లా అదనపు కలెక్టరు అధ్యక్షతన నిర్వహించబడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ఏర్పాట్ల పై సంబంధిత శాఖలకు కేటాయించిన విధులను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. నమాజ్ వేళలో కరెంటు ఉండేలా చూడాలన్నారు. రంజాన్ మాసంలో కరెంట్ , మంచినీరు వంటి సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మసీదుల వద్ద పరిష్టమైన పారిశద్య పనులు చేపట్టాలని , మంచినీరు సౌకర్యం కల్పించాలని , వీధి దీపాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని , విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని , ముఖ్యంగా ప్రార్ధనా సమయాలలో విద్యుత్ ప్రసారం ఉండేలా చూడాలని ఆదేశించారు. మున్సిపాలిటీ వార్డులలో మంచినీరు సమయానికి వచ్చేలా చూడాలన్నారు. మంచి నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సోదరభావంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకునే రంజాన్ మాసం అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. మత సామరస్యానికి ప్రతీక గా జిల్లాను నిలపాలన్నారు.అడిషనల్ ఎస్పీ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో , మసీదుల వద్ద అన్ని ఏర్పాటు లు చేస్తామని , రంజాన్ మాసంలో పూర్తి బందోబస్తు ఉంటుందని , సెక్యూరిటీని ఏర్పాట్లు చేస్తామని , అందరి సహకారంతో సామరస్య వాతావరణంలో రంజాన్ మాసం నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ , భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి , పోలీస్ అధికారులు , మత పెద్దలు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గణిత ఉపాధ్యాయుడిగా మారిన జిల్లా కలెక్టర్...

**-విద్యార్థులు కష్టపడి చదివి నూటికి నూరు శాతం ఉత్తీర్ణత ఫలితాలు సాధించాలి...**

**-అసక్తిగా తిలకించిన పాఠశాల విద్యార్థులు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18** పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి నూటికి నూరు శాతం ఉత్తీర్ణత ఫలితాలు సాధించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.బుధవారం రోజు యాదగిరి గుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎంత ఉన్నారని , అందులో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఎంత మంది ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. సబ్జెక్ట్ ల వారిగా సిలబస్ మొత్తం పూర్తయిందా అని ఆరా తీశారు.ప్రతి రోజు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారా అని అడిగి , ప్రతిరోజు ఉదయాన్నే 5 గంటలకు విద్యార్థులకు వేకప్ కాల్ చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులను గణితంలో కలెక్టర్ సూటిగా ప్రశ్నలు వేసి , విద్యార్థులకు బోర్డు పై అర్థమయ్యే విధంగా కలెక్టర్ బోధించారు. పదవ తరగతి పరీక్షల సమయం దగ్గర పడుతుంది కాబట్టి ఇప్పటి నుండే కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని , పరీక్షలకు ఒక ప్రణాళిక వేసుకొని మంచిగా చదివి 100 శాతం ఉత్తీర్ణత పొంది మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు. పదవ తరగతి అనేది విద్యార్థులకు జీవితం లో పై స్థాయికి వెళ్లడానికి మొదటి మెట్టు అని కలెక్టర్ విద్యార్థులకు హిత బోధ చేశారు. విద్యార్థులు వెనుకబడిన సబ్జెక్టులపై ఒకటికి రెండుసార్లు చదివి తనకు తానే అంకిత భావంతో వ్రాసి పరిశోధించు కోవాలన్నారు. బీద కుటుంబం నుండి ఉన్నత స్థాయికి ఎదగాలంటే తరతరాలుగా మార్చేది చదువు ఒకటే మార్గం అని కలెక్టర్ హితవు పలికారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి బోధన అందుతుందని , ఇప్పటి నుండే గ్రామాల్లో ప్రజలకు , విద్యార్థి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల విద్యా బోధన పై అవగాహన కల్పించాలన్నారు. గ్రామంలో ఉండే ప్రతి విద్యార్థి ప్రభుత్వ బడిలో చదువుకునేల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# ఎర్రవెల్లిలో కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు



**-మాజీ వైస్ ఎంపీపీ శ్రీనాథ్ గౌడ్ మర్యాదపూర్వక భేటీ...**

**ఇల్లంతకుంట,ఫిబ్రవరి 18 ( మన వార్త ప్రతినిధి);**సిద్దిపేట జిల్లా ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును ఇల్లంతకుంట మండల మాజీ వైస్ ఎంపీపీ సుదగోని శ్రీనాథ్ గౌడ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర అభివృద్ధికి కేసీఆర్ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొంటూ,ఆయన ఆయురారోగ్యాలతో మరిన్ని సంవత్సరాలు ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు.

## ప్రమాదాల నివారణకు గ్రామపంచాయతీ సిబ్బందితో చెట్ల కొమ్మల తొలగింపు




**(మన వార్త ప్రతినిధి) ఎల్లారెడ్డిపేట మండల్ ఫిబ్రవరి 18 :** ప్రమాదాల నివారణ కోసం ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్ఐ రాహుల్ రెడ్డి, సూచనల మేరకు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సిరిసిల్ల కామారెడ్డి ప్రధాన రహదారి మధ్య గల డివైడర్ లో గ్రామపంచాయతీ పెంచిన చెట్లకు జిబ్బుగా పెరిగిన కొమ్మలను గ్రామ సర్పంచ్ ఎలగందుల నరసింహులు, గ్రామ పంచాయితీ సిబ్బందితో బుధవారం తొలగించేశారు, గొల్లపల్లి వైపు సాధు వెంకట్రెడ్డి ఐటిఐ వరకు ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సిరిసిల్ల కామారెడ్డి ప్రధాన రహదారి లోని డివైడర్ లో పెంచిన చెట్ల కొమ్మలు జిబ్బుగా పెరగడంతో రోడ్డు మలుపుల వద్ద వచ్చిపోయే వాహనాలు వాహనదారులకు కనిపించక పోవడంతో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి, దీంతో గొల్లపల్లి ఎల్లారెడ్డిపేట మధ్య కామారెడ్డి సిరిసిల్ల ప్రధాన రహదారి పై ఇటీవల నలుగురైదుగురు రోడ్డు ప్రమాదంలో మరణించారు, ఈ మరణాలను సీరియస్గా తీసుకొని సీఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్ఐ రాహుల్ రెడ్డి, ప్రమాదానికి కారణమవుతున్న జిబ్బుగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించాలని సర్పంచ్ ఎలగందుల నరసింహులు,తో చర్చించారు, చర్చల అనంతరం వెంటనే స్పందించిన ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎలగందుల నరసింహులు, గ్రామపంచాయతీ సిబ్బంది చేత సిరిసిల్ల కామారెడ్డి ప్రధాన రహదారిపై పెంచిన చెట్లకు జిబ్బుగా పెరిగిన చెట్ల కొమ్మలను బుధవారం తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు, ప్రమాదాల నివారణకు చెట్ల కొమ్మలను తొలగింపజేసినందుకు వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు

# సిద్ధార్థ రెడ్డి 4 వారాలలో లొంగిపోవాలి...

**-సినీనటి ప్రత్యూష కేసులో సుప్రీం తుది తీర్పు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్తా జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18** గత 24 సంవత్సరాల క్రితం సంచలనం సృష్టించిన యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన సినీ నటి ప్రత్యూష హత్య కేసులో సుప్రీం కోర్టు తుది తీర్పునిచ్చింది. గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ నిందితుడు గుడిపల్లి సిద్ధార్థ రెడ్డి నాలుగో



వారాలలో లొంగిపోవాలని మంగళవారం రోజు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు విధించిన జైలు శిక్షను సవాల్ చేస్తూ సిద్ధార్థ రెడ్డి గతంలో సుప్రీం కోర్టును ఆశ్రయించారు. సిద్ధార్థ రెడ్డి పిటిషన్ను కొట్టివేసిన సుప్రీం కోర్టు..వెంటనే లొంగిపోవాలని ఆదేశించింది. ఈ కేసుకు సంబంధించిన వివరాలు ఇలా... సినీ రంగంలో హీరోయిన్ గా నటించిన ప్రత్యూష ఇంటర్మీడియట్ చదువు తున్నప్పుడు సిద్ధార్థ రెడ్డి అనే వ్యక్తితో ప్రేమలో పడింది. వీళ్ళ ప్రేమను సిద్ధార్థ రెడ్డి కుటుంబం ఒప్పుకోలేకపోవడంతో 2002 ఫిబ్రవరి 23న ప్రేమజంట పురుగుల మందు తాగారు. స్థానికులు వెంటనే ఇద్దరినీ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే సినీ నటి ప్రత్యూష మరణించగా సిద్ధార్థ రెడ్డి ప్రాణాలతో బయట పడ్డాడు ప్రత్యూషను ఆత్మహత్యకు ఉసిగొలిపాడని అతడికి స్థానిక కోర్టు 5 దేళ్లు శిక్ష విధించింది. దానితో అతడు హైకోర్టును ఆశ్రయించడంతో సిద్ధార్థ రెడ్డికి రెండేళ్లు జైలు శిక్ష విధించింది. తన కూతురు ది ఆత్మహత్య కాదని ప్లాన్ చేసి హత్య చేశారని సుప్రీం కోర్టులో ప్రత్యూష తల్లి సరోజినీ దేవి పిటిషన్ దాఖలు చేసింది. అది నేడు సుప్రీంకోర్టు విచారణ జరిపి తుది తీర్పునిచ్చింది. సిద్ధార్థ రెడ్డి బెయిల్ పిటిషన్ కొట్టి వేయడంతో పాటు రెండేళ్లు జైలు శిక్షను కూడా సమర్థించింది. సిద్ధార్థ రెడ్డి మరో నాలుగు వారాలలో లొంగి పోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో మాకు బాధ్యత పెరిగింది...

**-భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మనవార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18** హైదరాబాద్ గాంధీభవన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి




పాల్గొని మాట్లాడుతూ గడిచిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల తో మామీద మరింత బాధ్యత పెరిగిందన్నారు. నా పార్లమెంట్ పరిధిలో రెండు మున్సిపాలిటిలను ఓడిపోయాం. చేర్యాల , తిరుమలగిరి మున్సిపాలిటీ లలో నాయకులకు , కార్య కర్తలకు మధ్య గ్యాప్ ఉండటం ప్రధాన కారణం.అక్కడ ఉన్న నాయకులు కోవర్టు లాగా మరారు.పీసీసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ , ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తో కలసి రెండు మున్సిపల్ పరిధి లోని కో ఆర్డినేటర్లతో పోస్ట్ మార్టం చేస్తాం. రిపోర్ట్ తెప్పించి వాస్తవాలను తెలుసుకుంటాం.తిరుమలగిరిలో కాంగ్రెస్ ఓటమికి కారణమైన ఎవరైనా చర్యలు తీసుకోవాలి. చర్యలు తీసుకుంటే పార్టీ బాగు పడుతుంది. కెసీఆర్ కవి కృష్ణ శాస్త్రి , శ్రీ శ్రీ లాంటి వాడు.ప్రజల గురించి ఆలోచింది లేదు. కృష్ణ శాస్త్రి లాగా ఆయన బాధలన్ని ప్రజల బాధలు అనుకుంటుండు.ఇప్పుడు ఏమైంది ప్రజలు పామ్ హౌస్ లో కూర్చోబెట్టారు. కెసీఆర్ ప్రత్యక్ష పాత్ర పోషించకుండా పామ్ హౌస్ లో పండు కుంటున్నాడు. 2023 నుండి ఆరు సార్లు కెసీఆర్ ఘోరంగా ఓటమి పాలైండు. కెసీఆర్ లక్కీ నెంబర్ ఆరు. కీలకమైన కార్పొరేషన్ , మున్సిపల్ ఎన్నికల్లో కూడా ఓడి పోయాడు. తెలంగాణలో ఒక నాయకుడికి పది సంవత్సరాలు అధికారం ఇస్తున్నారు. 2023 నుండి 2033 వరకు కాంగ్రెస్ అధికారంలో ఉంటుంది. పది ఏండ్లు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటాడు.కెటిఆర్ బస్తి మీ సవాల్ సోషల్ మీడియా , ట్విట్టర్ కు మాత్రమే పరిమితం. బిఆర్ఎస్ సోషల్ మీడియా ప్రచారం ద్వారా ప్రజలు లొంగలేదు. కార్పొరేషన్ లో బిఆర్ఎస్ కు సున్నా వచ్చిందని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎద్దేవా చేశారు.

## యాదగిరిగుట్టలో ప్రారంభమైన లక్ష్మీ నరసింహుడి వార్షిక బ్రహ్మోత్సవాలు...

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18** తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరి గుట్ట దేవస్థానంలో ప్రారంభ మైన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు. బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం రోజు ఆలయంలో స్వస్తి , వాచనం , రక్షా బంధనం , విశ్వక్సేన ఆరాధన , ఆలయ ప్రధాన అర్చకులు , స్థానాచార్యులు సురేంద్ర ఆచార్యులు , కొండూరి వెంకటాచార్యుల ఆధ్వర్యంలో నేడు వైభవంగా స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో హాజరైన ఆలయ ఈఓ భవాని శంకర్ , ఆలయ చైర్మన్ నరసింహ మూర్తి , యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు , జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు అధికారులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంధమల్ల రిజర్వాయర్ భూ నిర్వాసితులకు చెక్కుల పంపిణీ...

**-చెక్కులను అందజేసిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18** గంధమల్ల రిజర్వాయర్ కోసం భూములు కోల్పోయిన




రైతులకు నష్టపరిహారం కింద చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య అన్నారు. బుధవారం రోజు కలెక్టరేట్ సమావేశం మందిరం జిల్లా కలెక్టర్ హనుమంత రావు , అదనపు కలెక్టర్ భాస్కరరావు లతో కలసి 412 మంది రైతులకు ఎకరానికి 24 లక్షల 50 వేల చొప్పున 87 ఎకరాలకు 22 కోట్ల 80 లక్షల 58 వేలు గంధమల్ల బండ్ పోర్షన్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ గంధమల్ల రిజర్వాయర్ కోసం రైతులు భూములు ఇవ్వడం వలన ఎనిమిది మండలలలో 50 వేల ఎకరాలకు నీరు అందుతుందని తెలిపారు. భూములు కోల్పోయిన రైతులు బాధపడకుండా ఉండేందుకు రిజర్వాయర్ కట్టిన తర్వాత ఉ పాధి కోసం , వారి కుటుంబాలకు మాత్రమే ఇవ్వడం జరుగుతుందని అన్నారు. భూ సేకరణ విషయంలో రైతుకు ఇంత పెద్ద మొత్తాన్ని ఇప్పించిన ఘనత కలెక్టర్ , అదనపు కలెక్టర్ దే అని అన్నారు.జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లడుతూ గంధమల్ల రిజర్వాయర్ కోసం భూములు ఇచ్చిన రైతుల కోసం చెక్కులను పంపిణి చేయడం జరిగిందని , ఈ పరిహారం తో రైతులకు ఆర్థిక భరోసా కల్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి , ఇరిగేషన్ యస్ ఈ రవీందర్ , ఈ ఈ రఘునాథ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ , తుర్కపల్లి ఎమ్మార్వో జలకుమారి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పెబ్బేరు మున్సిపాలిటీ రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం




**-ఎమ్మెల్యే మేఘారెడ్డి, డీసీసీ అధ్యక్షులు శివసేనారెడ్డి...**

**పెబ్బేరు.ఫిబ్రవరి18(మన వార్త ప్రతినిధి)**మున్సిపాలిటీ చైర్మన్ గా ఎన్నికైన అక్కి శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ముఖ్య అతిథులుగా ఈ పాల్గొన్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, డీసీసీ అధ్యక్షులు శివసేనారెడ్డి శాలువాతో.. సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పెబ్బేరు మున్సిపాలిటీ రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా మార్చితాం అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీ అభివృద్ధికి నోచుకోలేదని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఏ సమస్య ఉన్న తాను అందుబాటులో ఉంటూ పరిష్కరిస్తానని వెల్లడించారు.ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఓటమిపాలైన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు ఎవరు అధైర్య పడకూడదని, ప్రస్తుతం గెలిచిన కౌన్సిలర్లతో పాటే మీకు ప్రాధాన్యత ఉంటుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి,డీసీసీ అధ్యక్షుడు శివసేనరెడ్డి పేర్కొన్నారు.బుధవారం పెబ్బేరు మున్సిపాలిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యక్షులు సుమిత్ర ఎల్లారెడ్డిని వారు పెబ్బేరు మున్సిపల్ కార్యాలయంలో సన్మానించి అభినందించారు.చైర్మన్ వైస్ చైర్మన్ బాధ్యత స్వీకరణ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో అన్ని వార్డుల నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఊరేగింపును నిర్వహించారు.మొదట ఊరేగింపునకు హాజరైన ఎమ్మెల్యే మేఘారెడ్డి, డీసీసీ అధ్యక్షులు శివసేనారెడ్డి లను వారు గజమాలతో సత్కరించి పూల వర్షం కురిపిస్తూ బాణాసంచా కాల్చుతూ డప్పు వాయిద్యాల మధ్యన నృత్యాలు చేస్తూ ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సుభాష్ చౌరస్తా నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు చేపట్టిన భారీ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని కోలాహలంగా బయలుదేరారు.మహిళలు ఉత్సాహంగా నృత్యాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ తరపున బీ ఫామ్ పంపింది ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులందరిని పెబ్బేరు పట్టణ ప్రజలు ఎంతగానో ఆదరించారనీ...దాంతో పెబ్బేరు మున్సిపాలిటీ చైర్మన్ గా అక్కి శ్రీనివాస్ గౌడ్,వైస్ చైర్మన్ గా సుమిత్ర ఎల్లారెడ్డి పదవి బాధ్యతలు చేపట్టారని వారు పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టి పల్లెలను పట్టణాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తుందని వారు అన్నారు.పెబ్బేరు పట్టణానికి సంబంధించిన 30 పడకల ఆసుపత్రి, రోడ్డు విస్తరణ, సంత స్థల వివాదం, సీసీ రోడ్లు, వీధిలైట్లు, లాంటి అనేక మౌలిక వసతులపై దృష్టి సారించి కేవలం సంవత్సరంలో పట్టణాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు.కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు, పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల నాయకులు, మహిళలు, కార్యకర్తలు యువకులు, పెద్దలు పార్టీ శ్రేణులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు


# కుతురు అరుంధతికి జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన ప్రభుత్వ విప్...



**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు , శాసన సభ్యులు బీర్ల అయిలయ్య-అనిత దంపతుల ప్రథమ పుత్రిక చిరంజీవి అరుంధతి పుట్టిన రోజు సందర్భంగా బుధవారం రోజు ఉదయం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక ఆశీర్వ చనం అందజేయగా ఆలయ అధికారులు లడ్డు ప్రసాదాన్నీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయిలయ్య స్వగృహంలో కూతురు జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.

## సమాచార హక్కునీ లెక్కచేయని అధికార యంత్రాంగం 80 రోజులు గడిచినా స్పందన లేదు మట్ట పవన్ రెడ్డి






**ఇల్లందకుంట, జనవరి 18, (మనవార్త ప్రతినిధి):**ఇల్లందకుంట మండలం పరిధిలోని కనగర్తి గ్రామంలో సమాచారం హక్కు చట్టం కింద దాఖలు చేసిన ఆర్‌టీఐ దరఖాస్తుకు 80 రోజులు గడిచినా స్పందన రాకపోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.కనగర్తి గ్రామానికి చెందిన మట్ట పవన్ రెడ్డి గ్రామ పంచాయితీకి కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదలైన నిధుల మంజూరు, ఖర్చుల వివరాలు, అభివృద్ధి పనుల అంచనాలు, టెండర్ ప్రక్రియ, బిల్లులు, వౌచర్లు, లబ్ధిదారుల జాబితా, పనుల అమలు స్థితి తదితర అంశాలపై పూర్తి వివరాలు ఇవ్వాలని కోరుతూ సమాచార హక్కు చట్టం, 2005 ప్రకారం అధికారికంగా ఆర్‌టీఐ అప్లికేషన్‌ను గ్రామ పంచాయితీ కార్యదర్శికి సమర్పించారు.అప్లికేషన్ సమర్పించిన రోజునే రిసీవ్డ్ కాపీ తీసుకున్నట్లు ఆయన తెలిపారు. చట్టం ప్రకారం 30 రోజుల్లోపు సమాచారం అందించాల్సి ఉన్నప్పటికీ, 80 రోజులు పూర్తయినా సంబంధిత కార్యాలయం నుంచి ఎటువంటి సమాధానం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.చట్టపరమైన నిబంధనలు ఏమంటున్నాయి?సమాచార హక్కు చట్టం ప్రకారం 30 రోజుల్లోపుసమాచారంఇవ్వాలి.సమాచారం ఇవ్వకపోతే కారణాలు తెలియజేయాలి.నిర్లక్ష్యం వహించిన అధికారిపై జరిమానా విధించే అధికారం సమాచారం కమిషన్‌కు ఉంది.అయితే ఇప్పటివరకు ఎలాంటి లిఖితపూర్వక సమాధానం లేకపోవడం గమనార్హమని గ్రామస్తులు పేర్కొంటున్నారు.ప్రజల డబ్బు ప్రజలకే సమాచారం ప్రభుత్వ నిధులు ప్రజల పన్నుల రూపంలో సమకూరుతాయని, వాటి వినియోగంపై ప్రజలకు తెలుసుకునే హక్కు ఉందని మట్ట పవన్ రెడ్డి స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధి పనులపై పారదర్శకత లేకపోతే అనుమానాలు తలెత్తే అవకాశం ఉందని అన్నారు.గ్రామంలో జరిగిన రహదారి నిర్మాణం, కాలువల మరమ్మతులు, భవన నిర్మాణాలు, స్ట్రీట్ లైట్లు, శుద్ధి నీటి పథకాలు వంటి పనులపై ఖర్చుల వివరాలు బహిరంగంగా ప్రదర్శించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.తదుపరి చర్యలు సమాచారం తక్షణమే అందజేయాలని, లేనిపక్షంలో మొదటి అప్పీల్ దాఖలు చేసి పై అధికారులను ఆశ్రయిస్తామని, అవసరమైతే రాష్ట్ర సమాచారం కమిషన్‌ను సంప్రదిస్తామని ఆయన తెలిపారు. చట్టపరమైన మార్గాలను అనుసరించి ప్రజలకు న్యాయం చేయించుకుంటామని స్పష్టం చేశారు.గ్రామ పంచాయితీ అధికారులు ఈ విషయంపై స్పందించి పారదర్శకంగా వ్యవహరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ నిధుల వినియోగంపై స్పష్టత ఇవ్వడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## గ్రామాన్ని సందర్శించిన గ్రూప్ I శిక్షణ అధికారులు

**-గజ్వేల్ మండలం దిలాల్ పూర్ ఎం జి ఎన్ అర్ ఈజీ ఏ పనుల పరిశీలన...**

**-గజ్వేల్ ఫిబ్రవరి 18 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ మండలం దిలాల్పూర్ గ్రామాన్ని గ్రూప్-1 శిక్షణ అధికారులు సందర్శించారు బుధవారం గ్రామంలో



జరుగుతున్న ఎంజి ఎన్ఆర్ఈజీఏ పనులను పరిశీలించారు అనంతరం కూలీలతో జరుగుతున్న పనులపై అడిగి తెలుసుకున్నారు.రెండు రోజుల పర్యటన లోహొ భాగంగా దిలాల్ పూర్ గ్రామ పంచాయతీ లోహొ గ్రామ సర్పంచ్ శ్రీ వెంకన్నగారి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పర్యవేక్షించారు.హొహొ రెండవ రోజు ట్రైనీ అధికారులు గ్రామంలోహొ పని చేస్తున్నహొ కూలీలతో మాట్లాడి,వారు చేసే పనిలో కూలీ ఎంత వస్తుందని, వారూ ఎన్ని గంటలు పని చేస్తున్నారని అరా తీశారు.మీ పని చేసిన రూపాయలు మీకు ఎలా ఇస్తున్నారు , పని ప్రదేశంలో ఏమైనా సౌకర్యాలు కల్పించ బడుచున్నావా,అని అడగటం జరిగిందన్నారు. అందుకు కూలీలు ఉదయం 8-00హొ గంటల నుండి మధ్యాహ్నం 12-30 వరకు పని చేస్తున్నామని, పని చేస్తున్నప్పుడు రెండు ఫోటోలుహొ తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. పేమెంట్ మాకు ఆధార్ నెంబర్ లింక్ అయిన బ్యాంక్ ఖాతాలో జామకవడం జరిగింది అని చెప్పడం జరిగిందన్నారు.అనంతరం గ్రామ పంచాయతీ లో ఉన్న రికార్డులు, పరిపాలన విధానాలు, అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. పంచాయతీ విధి విధానాలు ,హొ గ్రామ పంచాయతీ మీటింగ్ లు,గ్రామ సభల గురించి చెప్పడం,గ్రామ పంచాయతీ లో వచ్చే నిధులు , ఖర్చులు ఎలా ఉంటాయి అని వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఏ. ప్రవీణ్,ఎం పి ఓ ఆర్. దయాకర్, గ్రామ స్థాయి అధికారులు,తదితరులు పాల్గొన్నారు.


## ఎఫ్డిసి మాజీ ని కలసిన కౌన్సిలర్



**-5 వార్డు కౌన్సిలర్ మన్నే రూప వెంకటేష్....**

**గజ్వేల్ ఫిబ్రవరి 18 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 5 వార్డు కౌన్సిలర్ అన్ని రూప వెంకటేష్ ఎఫ్ డి సి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు బుధవారం హైదరాబాదులోని ఆయన నివాసానికి వెళ్లిన వారిని ఆయన శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా ఎఫ్డిసి మాజీ చైర్మన్ మాట్లాడుతూ ప్రస్తుతం యువతరం పరిపాలన కొనసాగుతుందని అభివృద్ధిలో రాజీ పడకుండా ముందుకు వెళ్లాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల కోసం పనిచేస్తుందని నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు. వార్డు సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి పరిష్కారం దిశగా పని చేయాలని సూచించారు. వార్డు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధిలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని ఐదవ వార్డును ఆదర్శంగా నిలపాలన్నారు.ఈ కార్యక్రమంలో బూర్గుపల్లి మాజీ సర్పంచ్ వంటేరు విష్ణు వర్ధన్ రెడ్డి,మెతుకు సాయిబాబా,రఫీ,ఎక్కలదేవి కన్నా యాదవ్,వేణు,విఠల్, యూనిస్,ఉపేందర్,నాగరాజు,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## భూక్య జంపన్న ఆధ్వర్యంలో 25వ విడత ఉచిత కంటి వైద్యం



**ములుగు ఫిబ్రవరి 18 మన వార్త ప్రతినిధి** ములుగు ప్రజలకు మరోసారి సేవా కార్యక్రమం రూపంలో వెలుగునిచ్చే ప్రయత్నం ప్రారంభమైంది. భారత రాష్ట్ర సమితి ములుగు నియోజకవర్గ జిల్లా నాయకుడు భూక్య జంపన్న ఆధ్వర్యంలో 25వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఈ నెల 20వ తేదీ (శుక్రవారం) నిర్వహించనున్నారు.ఇప్పటికే 24 విడతలుగా విజయవంతంగా నిర్వహించిన ఈ శిబిరం ద్వారా వైల మంది పేద, మధ్యతరగతి ప్రజలకు కంటిచూపు సమస్యల నుంచి ఉపశమనం లభించినట్లు నిర్వాహకులు తెలిపారు. 25వ విడతలో భాగంగా నిర్వహించనున్న ఈ శిబిరంలో పూర్తి స్థాయి కంటి పరీక్షలు నిర్వహించడమే కాకుండా, బీపీ, షుగర్ వంటి ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు కూడా ఉచితంగా చేయనున్నట్లు చెప్పారు.కంటి లోపం గుర్తించిన వారికి అవసరమైన చికిత్సతో పాటు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. అర్హులైన వారికి మందులు, అవసరమైన సలహాలు కూడా అందజేయనున్నట్లు పేర్కొన్నారు అంధత్వ రహిత సమాజమే లక్ష్యం ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ,"కంటిచూపు కోల్పోతే మనిషి జీవితమే చీకటిలోకి వెళ్లినట్లే. చాలామంది చిన్న సమస్యను పట్టించుకోకపోవడం వల్ల పెద్ద ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎవ్వరూ కూడా కంటి సమస్యలతో బాధపడకుండా, ప్రతి ఒక్కరూ స్వతంత్రంగా జీవించాలనే లక్ష్యంతోనే ఈ శిబిరాలను నిరంతరం నిర్వహిస్తున్నాం," అని తెలిపారు.ప్రజలకు ప్రత్యేక విజ్ఞప్తి కంటిచూపు మందగించిన వారు శుక్లాల సమస్యతో బాధపడుతున్న వారు తరచుగా కంటి నొప్పి, మసక చూపు వంటి సమస్యలు ఎదుర్కొంటున్న వారు ఈ అవకాశాన్ని తప్పక వినియోగించుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు, వృద్ధులు ఈ శిబిరానికి అధిక సంఖ్యలో హాజరై ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు.కళ్లకు వెలుగుడ జీవితానికి కొత్త ఆశ అనే నినాదంతో నిర్వహిస్తున్న ఈ శిబిరం ములుగు ప్రాంత ప్రజలకు మరింత ప్రయోజనకరంగా మారుతుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.

## కౌన్సిల్ సభ్యులను సన్మానించిన ఏఐటీయుసి కార్మిక సంఘం నాయకులు



**గజ్వేల్ ఫిబ్రవరి 18 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ నూతనంగా ఎన్నికల్లోగెలుపొందిన కౌన్సిలర్ లను ఎఐటియుసి అమాలి కార్మిక సంఘం నాయకులు సన్మానించారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో కౌన్సిలర్లను సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 7వ వార్డు,8 వార్డు,9 వార్డు,12 వ వార్డుహొ మంన్నెంవిష్ణువర్ధన్ రెడ్డి, గుగ్లోత్ రమేష్,షేర్ పల్లె ఉపేందర్ రెడ్డి, యెల్దండినరసింహారెడ్డి లను పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రజలు నమ్మకంతో ఎన్నుకున్న మీరు ప్రజల అభివృద్ధి కోసం పని చేయాలన్నారు. అందరికీ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికై శ్రమించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కౌన్సిల్ సభ్యులు శివలింగ కృష్ణ, చింతకిందిస్వామి, కొండ కింది పోచయ్య, కొండిరాజ్యం,హమాలి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రఘునందన్ రావు ని కలిసిన కౌన్సిలర్

**గజ్వేల్ ఫిబ్రవరి 18 మన వార్త ప్రతినిధి** ఉమ్మడి మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావుని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 4 వార్డు కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం ప్రజ్ఞాపూర్ త్రిశక్తి ఆలయ సభ్యులతో కలిసి ఆయన హైదరాబాద్ లో కలిశారు. అనంతరం ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన4వార్డ్ కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్ ను ఎంపీ రఘునందన్ రావు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చూపించిన ఏకైక కౌన్సిలర్ శ్రీనివాస్ అని కొనియాడారు. పట్టు వదలని విక్రమార్కుల కౌన్సిలర్ అయి వస్తానని, నాకు మాట ఇచ్చిన సీనన్న కౌన్సిలర్ అయ్యాకే నా వద్దకు వచ్చారని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీ తో కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి పార్టీ బీఫామ్ వచ్చేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈనెల ప్రజ్ఞాపూర్ త్రిశక్తి ఆలయంలో 24, 25, 26 తేదీల్లో ఆలయ ప్రథమ వార్షికోత్సవం నిర్వహిస్తున్నామని హాజరు కావాల్సిందిగా ఆహ్వాన పత్రికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో త్రిశక్తి ఆలయ కమిటీ అధ్యక్షుడు కదుల్ల ఎల్లేశం, శ్రీరామ్ కృష్ణ, మాజీ కౌన్సిలర్ రొట్టెలరాందాస్, తలారిరాజు, ఎలమధు, పుట్ట చందు,తదితరులు పాల్గొన్నారు.

# దామెరలో దొంగల బీభత్సం

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 18 మన వార్త ప్రతినిధి** మండల కేంద్రంలోని దామెర గ్రామంలో ఆవుల సంపత్ ఇంట్లో మధ్యాహ్నం రెండు గంటల సమయంలో దొంగతనం జరిగింది బాధితులు తెలిపిన వివరాల ప్రకారం సంపత్ కుటుంబ సభ్యులు వ్యవసాయ పనుల్లోకి వెళ్ళగా తిరిగి ఇంట్లోకి వచ్చేసరికి తలుపు తెరిచి ఉండడంతో అనుమానంతో ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తాళం పగలగొట్టి అందులోని వస్తువులను చిందరమందరం ఉండడంతో పరిశీలించి చూడగా ఇంట్లో ఉన్న నగదు రెండు లక్షల రూపాయలు ఎనిమిది తులాల బంగారం 40 తులాల వెండి ఎత్తుకెళ్లినట్టు బాధితుడు తెలిపారు ఈ విషయాన్ని వందకు డయల్ చేయడంతో సీఐ రమేష్ ఎస్సై ప్రవీణ్ కుమార్ లు సంఘటన స్థలాన్ని పరిశీలించడం జరిగింది అనంతరం డాగ్ స్కాడ్ తో ఇంటి పరిసరాలను పరిశీలించడం జరిగింది బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ పులి రమేష్ తెలిపారు.

## జిల్లాలోని బ్యాంకులు సమన్వయంతో పని చేయాలి...

**-జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేయాలి...**

**-పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ పిఎల్పి కరపత్రంను ఆవిష్కరించిన కలెక్టర్...**

**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18** యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న బ్యాంకులు




సమన్వయంతో పని చేసి జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించారు. బుధవారం రోజు మినీ మీటింగ్ హాల్ లో జిల్లా కలెక్టర్ , లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ (డిసిసి)/డిఎల్ఆర్సి సమావేశం నిర్వహించారు. సమావేశంలో వివిధ ప్రభుత్వ పథకాల అమలు 2025-26 ఆర్థిక సంవత్సరంలో డిసెంబర్ 2025 వరకు సాధించిన ప్రగతి పై సమీక్షించారు. 2025-26 సంవత్సరానికి గాను రూ. 6717.56 కోట్ల వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యంగా నిర్ణయించగా , ఇప్పటి వరకు రూ. 5966.30 కోట్ల రుణాలు మంజూరు చేయబడినట్లు ఎల్డిఎం శివ రామ కృష్ణ తెలిపారు. ఇది వార్షిక ప్రణాళికలో 88.82 శాతం సాధనగా పేర్కొన్నారు.ప్రాధాన్యతా రంగానికి రూ. 5392.22 కోట్ల రుణ ప్రణాళిక లో రూ. 4219.15 కోట్ల రుణాలు మంజూరు చేయ బడినట్లు తెలిపారు. ఇది 78.25 శాతం సాధన. గ్రామీణాభివృద్ధి శాఖ, బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు రూ. 611.18 కోట్ల ప్రణాళికగా గాను రూ. 502.97 కోట్ల రుణాలు మంజూరు చేయగా , 82.3 శాతం సాధన నమోదైందని . అదేవిధంగా , ఎంఈపిఎంఏ ద్వారా రూ. 104.08 కోట్ల రుణాలు మంజూరు చేయడం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలైన పీఎంఈజీపీ , పీఎం విశ్వకర్మ , పీఎం స్వనిధి , జన సురక్ష పథకాల వంటి పథకాల లక్ష్యాలను బ్యాంకులు సమయానికి పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమం అనంతరం రాబోయే 2026-27 సంవత్సరానికి నాబార్డ్ రూపొందించిన పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ ( పిఎల్పి) కరదీపికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. నాబార్డు ప్రతి జిల్లాకు ప్రతి సంవత్సరం పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ సిద్ధం చేస్తుంది. ప్రాధాన్యతా రంగంలో జిల్లాలో అందు బాటులో ఉన్న భౌతిక , ఆర్థిక సామర్థ్యాలను అంచనా వేసి , దాని ఆధారంగా లీడ్ బ్యాంక్ వార్షిక జిల్లా క్రెడిట్ ప్లాన్ (డిసిపి) రూపొందిస్తుంది.యాదాద్రి భువనగిరి జిల్లాకు సంబంధించిన 2026-27 పీఎల్పీ ప్రకారం , సూక్ష్మ , చిన్న , మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) కోసం రూ. 1182.52 కోట్లు , విద్యా రుణాలకు రూ. 22.57 కోట్లు , గృహ రుణాలకు రూ. 90.34 కోట్లు మరియు ఇతర ప్రాధాన్యతా రంగాలకు రూ. 28.58 కోట్లు కలిపి మొత్తం ప్రాధాన్యతా రంగానికి రూ. 6337.71 కోట్ల ఆర్థిక అవకాశాన్ని నాబార్డ్ అంచనా వేసింది. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , జిల్లా పరిశ్రమల శాఖ జీఎం రవీందర్ , ఆర్బిఐ ఏజీఎం లక్ష్మీ శ్రావ్య , నాబార్డ్ డీడీఎం రవీందర్ , ఎంఈపిఎంఏ డీఎంసీ రమేష్ , ఎల్డిఎం కె. శివ రామ కృష్ణ , వివిధ బ్యాంకుల ప్రతినిధులు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు సీజ్- పోలీస్ స్టేషన్ కు తరలింపు



**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 18 ( మన వార్త ప్రతినిధి)** అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని సంబంధిత అధికారుల ద్వారా అనుమతులు తీసుకొని ఇసుక రవాణా చేయాలని తెలిపారు, చిన్న శంకరంపేట మండలం చందాపూర్, బాగిర్తి పల్లి గ్రామ శివారులలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు, ఈ సందర్భంగా ఎస్సై నారాయణ గౌడ్ మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని వాల్టా చట్టానికి విరుద్ధంగా ఎవరు పనిచేసిన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చిన్న శంకరంపేట ఎస్ఐ నారాయణ గౌడ్ హెచ్చరించారు, నమ్మదగిన సమాచారం మేరకు మండలంలోని బాగిర్తి పల్లి, చందాపూర్ , గ్రామ శివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారం రావడంతో పోలీసులు దాడులు నిర్వహించి మూడు ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించడం జరిగిందని వాటిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు, బాగిర్తిపల్లికి చెందిన రెండు ట్రాక్టర్లు, జంగారాయి గ్రామానికి చెందిన ఒక ట్రాక్టర్ను, పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు,

# చైర్మన్ "దంపతులకు "పౌర సన్మానం"



**మధిర,ఫిబ్రవరి 17( మన వార్త),** బుధవారం సాయంత్రం మధిర మున్సిపాలిటీకీ నూతనశీగా ఉప ముఖ్యమంత్రి ఆర్థికశాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ఆధరాబిమానంతో నూతనశీగా మధిర మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా ఎన్నికైన ఖమ్మంజిల్లా కాకతీయ కమ్మజన సేవా సమితి సభ్యులు ఐన సామినేని సుజాత రామనాదశీ దంపతులకు ఇల్లందులపాడు గ్రామ నివాసులు రామనాదశీ అప్త మిత్రులు సన్న కారు రైతు సోదరుడు రేగళ్ల చిన్న పుల్లయ్య, ఎల్ఐసి ఏజెంట్ పంతంగి సంఘమేశ్వరరావు అదే విధంగా ఇల్లందులపాడు సీనియర్ వి ఆర్ ఏ పంతంగి వెంకటేశ్వర్లు అల్లుడు కుమార్తె ప్రముఖ సంఘ సేవకులు లంకా కొండయ్య సంధ్య దంపతులు రామనాదం సుజాత దంపతులను పూల బొకేలు పట్టుశాలువాలు ఘనంగా సత్కరించారు. ఇల్లందులపాడు చైర్మన్ గృహంలో జరిగిన ఈ కార్యక్రమంను ఉద్దేశించి వారు మాట్లాడుతూ మంచి వ్యక్తి, వివాదరహితుడు బడుగు బలహీన వర్గాల ప్రజలు రైతు మిత్రులు రాజకీయ ప్రముఖు లా అభిమాని అని వారు మాట్లాడుతూ హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.

## రంజాన్ సందర్భంగా షాపులు, ఎస్టాబ్లిష్ మెంట్లకు ప్రత్యేక మినహాయింపులు...

**-ఉత్తర్వులు జారీ చేసిన లేబర్ కమిషనర్ దాన కిషోర్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18** ఫిబ్రవరి 19 నుండి మార్చి 20, 2026 వరకు మినహాయింపులు అమలు రోజూ ఉదయం 5 గంటల వరకు షాపులు తెరిచి ఉంచేందుకు అనుమతిని ఇవ్వడం జరిగిందన్నారు. తెలంగాణ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టంలోని కొన్ని నిబంధనల నుంచి మినహాయింపు. రంజాన్ నెల దృష్ట్యా ఉత్తర్వులు జారీ చేసిన లేబర్ కమిషనర్ దాన కిషోర్.అదనపు పని చేసిన ఉద్యోగులకు డబుల్ వేతనం చెల్లించాలి. సెలవు రోజుల్లో పని చేస్తే ప్రత్యామ్నాయ సెలవు తప్పనిసరి. ఏ రోజు అయినా పని సమయం 13 గంటలు మించకూడదు. మహిళా ఉద్యోగులకు అదనపు పని నుంచి మినహాయింపు ఉంటుంది.రాత్రి 8:30 తర్వాత మహిళా ఉద్యోగులను పని చేయించ రాదు.

## విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి...



**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 18 ( మన వార్త ప్రతినిధి)** విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించేందుకు ముందు నుంచే ప్రణాళిక సిద్ధం చేసుకుని ముందుకు సాగాలని పీఎం శ్రీ పాఠశాల అయిన తెలంగాణ మోడల్ పాఠశాలలో వ్యక్తిత్వాన్ని పులులు ప్రొఫెసర్ డాక్టర్ నాగరాజు, ప్రొఫెసర్ డాక్టర్ శోభన్ లు అవగాహన కల్పించారు, చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని పీఎం శ్రీ పాఠశాలలైన తెలంగాణ మోడల్ పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులకు విద్యతోపాటు భవిష్యత్తులో సమాజంలో ఎదురయ్యే సమస్యలపై వాతావరణం లో వచ్చే మార్పు నాయకత్వ లక్షణాలపై అవగాహన కల్పించారు, భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను సునాయాసంగా ఎదుర్కోవాలంటే చదువులో మెరుగైన ఫలితాలు సాధించాలని, విద్యార్థులు తీసుకునే నిర్ణయాలే తమ భవిష్యత్తును మార్గదర్శనం చేస్తాయని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దీప్లా రాథోడ్, తెలంగాణ మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ వాణి కుమారి, సిబ్బంది పాల్గొన్నారు,

## యూరియా ఆన్లైన్లో కాకుండా నేరుగా ఆఫ్లైన్లో రైతులకు యూరియా అందించాలి

**గంభీరావుపేట మండలం మన వార్త ప్రతినిధి ఫిబ్రవరి 18** గంభీరావుపేట మండల కేంద్రంలోని గతంలో ఎరువులు ఎలా ఇచ్చా రోఅదేవిధంగా ఎరువుల దుకాణంలో నేరుగా యూరియా బస్తాలు అందించాలంటూ బుధవారం రోజు గంభరావుపేట మండల కేంద్రంలో గ్రోమోర్ దుకాణం వద్ద రైతులు నిరసన తెలిపారు యూరియా బస్తాల కొరకు ఓటిపి చూసుకొని తీసుకు నీ తీసుకోవాలంటే రైతులకు చాలా ఇబ్బంది కలుగుతుందని రైతులు కోరారు రైతుల కష్టాలు దూరం చేయాలని వారు వేడుకున్నారు పంటనే నమ్ముకున్న రైతులు ఆన్లైన్లో చాలా చాలా ఇబ్బంది కలుగుతుందని వారు పేర్కొన్నారు ఆన్లైన్లో కాకుండా ఆఫ్లైన్ పద్ధతులో యూరియా అందించాలని రైతులు ప్రభుత్వాన్ని కోరారు

## జమ్మికుంట లో బిఆర్ఎస్ విజయోత్సవ ర్యాలీ..

**–సంబరాల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు...**

**జమ్మికుంట, ఫిబ్రవరి18( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మున్సిపాలిటీ పీఠం పై గులాబీ జెండా ఎగురవేయడంతో బిఆర్ఎస్ ఛైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్( దిలీప్), వైస్ ఛైర్మన్ ముంతాజ్ ఆలీ మహమ్మద్ (జావిద్),కౌన్సిలర్లు,నాయకులు,కార్యకర్తలు పట్టణంలోని విజయోత్సవ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించడం



పై ఆనందం వ్యక్తం చేస్తూ,హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నేతృత్వంలో జమ్మికుంట పట్టణ ప్రజలు బీఆర్ఎస్ పార్టీపై,తమ పై ఉంచిన నమ్మకానికి నిలబెట్టుకుని,జమ్మికుంటను రాష్ట్రంలోనే ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు ఇచ్చిన తీర్పు అభివృద్ధికి అనుకూలమని,జమ్మికుంట పట్టణంలో మరింత వేగంగా అభివృద్ధి పనులు చేపట్టి ప్రతి వర్గానికీ న్యాయం చేసే విధంగా పాలన అందిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ నాయకత్వం, మార్గదర్శకత్వంలో జమ్మికుంటలో అభివృద్ధికి బాటలు వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 28 వరకు పన్నులు వసూళ్ళు పూర్తి చేయాలి..



**–మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్...**

**జమ్మికుంట, ఫిబ్రవరి 18( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఇంటి పన్నులు, నల్ల పన్నుల వసూళ్లలో వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి కమిషనర్ మహమ్మద్ అయాజ్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జమ్మికుంట మున్సిపాలిటీ పన్నుల వసూళ్లలో మొదటి స్థానం నిలిచిందని, అదే మాదిరిగా ఈ ఆర్థిక సంవత్సరం ఈ నెల 28వరకు పన్నుల వసూళ్లు పూర్తి చేయాలన్నారు. ఇప్పటికీ జమ్మికుంట మున్సిపాలిటీ టాప్ 5 స్థానంలో ఉందని ఈ నెల 28వరకు కష్టపడితే పన్నులు వసూళ్ళు పూర్తి చేయవచ్చన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో మూడు కోట్ల ఇంటి పన్ను వసూళ్లు చేసినందుకు గాను సి.డి.ఎం.ఎ నుండి నిధులు మంజూరు అయ్యాయని, ఇప్పుడు అదే మాదిరిగా పన్నులు వసూళ్ళు చేసి మరికొన్ని నిధులు మంజూరు చేసుకోవాలని ఆయన సిబ్బందికి సూచించారు. గతంలో ప్రజలు, మున్సిపల్ సిబ్బంది, ప్రజా ప్రతినిధుల సహకారంతో పన్నుల వసూళ్లలో మొదటి స్థానంలో నిలిచామని, ఈ ఆర్థిక సంవత్సరం పూర్తి స్థాయిలో పన్నులు వసూలు చేయడంలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని ఆయన కోరారు. అనంతరం పన్నుల వసూళ్ళు 100శాతం పూర్తి చేసిన మొదటి వార్డు వార్డు ఆఫీసర్ పోచం ను ఆయన అభినందించారు. పన్నుల వసూళ్లలో సహకరిస్తున్న ప్రజలకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, AE వికాస్, జె.ఏ.ఓ రాజశేఖర్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీధర్, రాజ్ కుమార్, దీపిక, రెవెన్యూ అధికారి భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ వాణి, శ్రీనివాస్ లతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని పర్యటన..

**– మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్రప్రసాద్‌కు కృతజ్ఞతలు...**

**జమ్మికుంట/హుజురాబాద్, ఫిబ్రవరి 18( మన వార్త ప్రతినిధి):**మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన రొంటాల సుహాసిని బుధవారం విద్యానగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్రప్రసాద్ దంపతులను ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. తన గెలుపుకు సహకరించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. చైర్ పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన సుహాసినిని తోట రాజేంద్రప్రసాద్, ఇతర కాంగ్రెస్ నాయకులు సాదరంగా ఆహ్వానించారు. పూల బొకేలు అందజేసి, శాలువాతో ఆమెను ఘనంగా



సన్మానించారు. ఎఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎరేణికుంట్ల సందీప్ (యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్), ఎచిట్యాల రేవంత్ (హుజురాబాద్ నియోజకవర్గ అసెంబ్లీ సెక్రటరీ) కేసరి మధుకర్ రావు, దిల్ శ్రీనివాస్, ఎపుల్ల అద్భుత రావు, ఎం నిఖిల్ ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వర్ణగిరి శ్రీనివాసుడి పాదాలను తాకనున్న సూర్య భగవానుడు...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18** తెలంగాణలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి దేవస్థానంలో తేదీ 19 గురువారం 2026 నుండి 21 శనివారం వరకు స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పాదాలను ప్రత్యక్షంగా తాకనున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు , చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ , గోపికృష్ణ , ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణ్ స్వామి పత్రికా ముఖంగా నేడోక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆది దేవుడు ప్రత్యక్ష భగవానుడు అయినటువంటి సూర్య భగవానుడు స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పాదాలను స్పర్శించడం ఎంతో విశేషం. దేవస్థాన నిర్మాణ పుర్వాంగం నుండి ప్రత్యక్ష స్వరూపమైన సూర్య భగవానునీ సూర్య కిరణాలు ఉదయాన్నే స్వామివారి పాదాలపై పడటం ఎంతో విశిష్టతను తెలియజేస్తుంది. ప్రథమ బ్రహ్మోత్సవం ప్రారంభ సమయంలో కూడా సూర్యుడు స్వర్ణగిరిషుడి పాదాలను తాకి ఆయన ఆజ్ఞను మాకు అందజేశారు. ఈ ద్వితీయ బ్రహ్మోత్సవం పరిసమాప్తి రోజున స్వామి వారి పాదాలను ఆ సూర్య భగవానుడు స్పర్శింపజేసి పరిపూర్ణతను ప్రసాదించనున్నాడు. సూర్య కిరణాలు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పాదాలపై పడటాన్ని భగవత్ కృపగా తెలిపారు. ఆలయ అర్చకులు కావున భక్తులందరికీ పేరుపేరునా ఇదే మా ఆహ్వానంగా తెలియజేస్తూ తేదీ 19 2026 గురువారం రోజు నుండి 21 శనివారం 2026 వరకు ఆ సూర్య భగవానుడు స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పాదాలను వీక్షించి స్వామి వారి అనుగ్రహాన్ని పొంద గలరని తెలిపారు.

## నూతన చైర్మెన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు..



**జమ్మికుంట, ఫిబ్రవరి 18( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని గణేష్ నగర్ సంజీవ హనుమాన్ దేవాలయంలో మున్సిపల్ నూతన చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ప్రత్యేక పూజలు చేశారు. 23వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించడమే కాకుండా 24వ వార్డులో తన చెల్లెలు మొలుగు ప్రణీతను కూడా స్వతంత్ర అభ్యర్థి గా బరిలో దించి ఇరువురు విజయం సాధించి మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికై స్థానిక గణేష్ నగర్ సంజీవ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తన చెల్లెలు మొలుగు ప్రణీత తో సహ తన విజయానికి సహకరించిన వార్డు ప్రజలను కలసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బాలుడితో బిక్షాటన చేయిస్తున్న తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ పాఠశాలకు పంపించాలని సూచన...



**వేములవాడ ఫిబ్రవరి 18 (మన వార్త )**వేములవాడ ఎగ్జిబిషన్ వద్ద భిక్షాటన చేస్తున్న బాలుడిని జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశాల మేరకు గుర్తించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఎదుట జిల్లా సంక్షేమ శాఖ అధికారులు హాజరు పరిచారు. వేములవాడ పట్టణంలోని ఎగ్జిబిషన్ వద్ద మంగళవారం రాత్రి ఓ బాలుడు గాంధీజీ వేషధారణలో భిక్షాటన చేస్తున్నట్లు చైల్డ్ హెల్ప్ లైన్ కు సమాచారం వచ్చింది. వెంటనే స్పందించిన జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం మిషన్ వాత్సల్య టీం, చైల్డ్ హెల్ప్ లైన్ టీం ని పంపించారు. వారు బాలుని రెస్క్యూ చేసి బాలల సంక్షేమ సమితి వారి ఆదేశాల ప్రకారము బాలుని పాఠశాలకు పంపించడానికి అతడి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ చేసి అప్పగించారు. మరోసారి భిక్షాటన కు పంపించినట్లయితే తల్లిదండ్రులపై జువైనల్ జస్టిస్ యాక్ట్ ప్రకారము కేసు నమోదు చేస్తామని జిల్లా సంక్షేమ అధికారి పీ లక్ష్మీరాజం హెచ్చరించారు.

## భీమేశ్వర స్వామి వారి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్ మొక్కు చెల్లించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ ఫిబ్రవరి 18 (మన వార్త)**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు ఆయనకు ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి స్వామివారి శేష వస్త్రం,లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు..మొక్కు చెల్లించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అభిమాని మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామానికి చెందిన గడ్డం శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మి దంపతులు కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేశారు. ఆది శ్రీనివాస్ వేములవాడ ఎమ్మెల్యేగా గెలిస్తే, స్వామివారికి ఎమ్మెల్యే ఎత్తుకు సమానంగా తులాభారం బెల్లం పంచిపెడతామని మొక్కుకున్నారు. తమ మనసులో పెట్టుకున్న సంకల్పం నెరవేరడంతో, స్వామివారి సన్నిధిలో తులాభారం బెల్లం పంచిపెట్టి మొక్కును చెల్లించుకున్నారు.


## పెద్దవాల్గోట్ గ్రామ మైనారిటీలకు నూతన బోరు వేయించిన సర్పంచ్



**–పెద్దవాల్గోట్ గ్రామ సర్పంచ్ పిట్ల వనిత నర్సింగ్...**

**నిజామాబాద్ జిల్లా సిరికొండ ( మన వార్త) ఫిబ్రవరి 18** సిరికొండ మండలం పెద్దవాల్గోట్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పిట్ల వనిత నర్సింగ్ మైనారిటీలకు.. ఎలాక్షన్ లో చేసిన వాగ్దానం.ప్రకారం మైనారిటీ షాధికానా వద్ద బోర్ వేయించడం జరిగింది... ఇట్టి కార్యక్రమంలో.... గ్రామసర్పంచ్,ఉపసర్పంచ్,గ్రామ కార్యదర్శి, కారోబార్, వార్డు సభ్యులు.మండల కిసాన్ కేత్ అధ్యక్షులు.నర్సారెడ్డి మరియు.మైనారిటీ అధ్యక్షులు లియకత్ అలీ, మైనారిటీ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## నెలవంక కనిపించింది రంజాన్ మాసం ప్రారంభమైంది



**–నేటి నుంచే ఉపవాస దీక్షలు...**

**–ధర్మనీరతికి నిదర్శనం రంజాన్ మాసం...**

**జమ్మికుంట,ఫిబ్రవరి 18 ( మన వార్త ప్రతినిధి:**ముస్లింలు ప్రతిష్టాత్మకంగా భావించే రంజాన్ మాసం మొదలైంది బుధవారం సాయంత్రం ఆకాశంలో నెలవంక కనిపించడంతో గురువారం తెల్లవారుజాము నుంచి ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలను ప్రారంభించారు. రంజాన్ ముస్లింలకు పవిత్ర మాసం. ఇస్లాశీ మతంలోని 12 నెలలో 9వ నెల పేరే రంజాన్. ఈ పండగనే ఈదుల్ పీతరుగా వ్యవహరిస్తారు. ఈ మాసంలో చేసే ప్రతి ఆధ్యాత్మిక కార్యక్రమం ఎన్నో రెట్ల ఫలితాలను అందిస్తుందని వారి విశ్వాసం. ప్రధానంగా ఇస్లాం ధర్మంలో ఐదు సిద్ధాంతాలు ఉన్నాయి. తౌహీద్ (అల్లా ఒక్కడే అని విశ్వసించడం), నమాజ్( ప్రతిరోజు ఐదు పూటల నవాజ్ చేయడం), రోజా( రంజాన్ నెలంతా ఉపవాసం ఉండడం),జకాత్( సంపాదనలలో రెండున్నర వంతు దానం చేయడం), హజ్(పవిత్ర మక్కా మసీదును దర్శించడం) ఐదు సిద్ధాంతాలలో మూడోది రోజా. ఈ నెలలోనే పవిత్ర ఖురాన్ గ్రంథం అవతరించింది ఈ కారణంగానే నెల రోజులపాటుఖురాన్ పఠిస్తారు. రంజాన్ నెల ఆరంభం నుంచి ముస్లింలు 30 రోజులపాటు కఠిన ఉపవాస దీక్షలు చేస్తారు. వేకువ జామున నాలుగు గంటలకు ఆహారం తీసుకుంటారు దీన్ని సహార్ అంటారు. ఆ తర్వాత సూర్యాస్తమయం అయ్యేవరకు పచ్చిమిర్చి నీళ్లు కూడా తీసుకోరు సాయంత్రం ఆరు గంటల తరువాత ఖర్జూర నీరు పండ్లతో ఉపవాసాన్ని విరమిస్తారు. దీన్ని ఇఫ్తార్ గా పేర్కొంటారు. రంజాన్ నెలలో ముస్లిం సోదరులు ఉపవాసాలతో పాటు రాత్రి ఈషా నమాజ్ అనంతరం తారావి నమాజ్ లు చేస్తారు. తారావీ నమాజులో ఆఫేజ్ ఖురాన్ కంఠస్థం చేసిన వారు ఖురాన్ వినిపిస్తారు. అల్లా ఆజ్ఞలు..ముస్లింలు అల్లా ఆజ్ఞలను విధిగా పాటిస్తూ ఉపవాస దీక్షలు చేయాలి. తారావిహ్ పాటు ప్రతిరోజూ అయిదు పూటలా నమాజ్ చేస్తూ ఖురాన్ పఠించాలి. నిర్మలంగా ఉంటూ విశ్వశాంతి కోసం అల్లాను వేడుకోవాలి. సంపాదనలో కొంత భాగాన్ని దానధర్మాలకు ఉపయోగించాలి. రంజాన్ పవిత్రతను వితరణ కార్యక్రమాలను చాటి చెప్పాలి. మత సామరాస్యం సమాజ కర్తవ్యంగా భావించాలి. షబే ఖదర్..చివరి పది రోజులు మసీదులోనే ఉండి భక్తిశ్రద్ధలతో అల్లాపై మనసు లగ్నం చేసి ప్రార్థనలు నిర్వహిస్తారు. రంజాన్ నెల ప్రారంభమైన తరువాత 27వ రాత్రి ఖదర్ జరుపుకుంటారు. షబ్ అంటే రాత్రి.. ఖదర్ అంటే గౌరవించడం.. ఈ రాత్రంతా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. జకాత్..ఈ మాసంలో పేదవారికి ఒక పూట భోజనం పెడితే ఆ అల్లా వెయ్యి పూటలా ఆహారాన్ని ప్రసాదిస్తాడని విశ్వాసం జకాత్ అంటే సంవత్సరంలో మిగులుదనాన్ని బంగారం, వెండి ఆభరణాలలో రెండున్నర వంతు పేదలకు పంచుతారు. జకాత్ తో సేవాభావం పెంపొందుతుంది. పండగ ముందు రోజు చేసే ఫిత్ రా (దానం)తో పేదలు కూడా సంతోషంగా గడుపుతారు. మాసంతంలో నెలవంక దర్శనంతో దీక్షలు పరిసమాప్తమవుతాయి. మతసామరస్యం..ఈద్–ఉల్–ఫితర్ సంతోషంతో జరుపుకుంటారు. ఈద్గా కు వెళ్లి ప్రార్థన చేశాక ఒకరికొకరు ఆలింగాల చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకుంటారు. మతాలకతీతంగా హిందువులు, క్రైస్తవులు సైతం ఇందులో పాల్గొంటారు.

## అరటికాయ కూర రుచిలో ప్రత్యేకత, ఆరోగ్యానికి మేలు



**డెస్క్,** తెలుగు వంటింట్లో అరటికాయ ప్రాధాన్యం అరటికాయ కూర తెలుగు రాష్ట్రాల్లో తరచుగా వండుకునే సంప్రదాయ వంటకంగా గుర్తింపు పొందింది. పప్పుతో, వేపుడుగా, పులుసుగా వివిధ రకాలుగా తయారుచేసే ఈ కూర భోజనానికి ప్రత్యేక రుచిని తీసుకువస్తుందని గృహిణులు చెబుతున్నారు. పండని అరటికాయను మసాలాలతో కలిపి వండితే సాదాసీదా అన్నంతో కూడా రుచిగా తినవచ్చని పేర్కొంటున్నారు. పోషకాల సమృద్ధ అరటికాయలో ఫైబర్, పొటాషియం, విటమిన్లు సమృద్ధిగా ఉండటంతో జీర్ణక్రియకు మేలు చేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. మలబద్ధకం సమస్య తగ్గించడంలో ఇది సహాయపడుతుందని పేర్కొంటున్నారు. పొటాషియం ఉండటం వల్ల రక్తపోటు నియంత్రణలో కూడా తోడ్పడుతుందని వైద్యులు సూచిస్తున్నారు. వంట విధానంలో జాగ్రత్తలు అరటికాయను తొక్క తీసిన వెంటనే నీటిలో వేసి ఉంచాలని గృహిణులు సూచిస్తున్నారు. లేకపోతే అది నల్లగా మారే అవకాశం ఉందని చెబుతున్నారు. తక్కువ నూనెతో వండితే పోషకాలు నిల్వ ఉంటాయని పేర్కొంటున్నారు. ఎక్కువగా వేయించడం ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పరిమిత మోతాదులోనే మేలు అరటికాయ కూర ఆరోగ్యకరమైనదే అయినప్పటికీ, అధిక మసాలాలు, నూనె కలిపితే ప్రయోజనం తగ్గే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. సమతుల్య ఆహారంలో భాగంగా వారానికి ఒకటి రెండు సార్లు తీసుకుంటే శరీరానికి మేలు చేస్తుందని పేర్కొంటున్నారు. రుచితో పాటు ఆరోగ్యాన్ని అందించే సంప్రదాయ వంటకంగా అరటికాయ కూర తెలుగు వంటింట్లో తన స్థానాన్ని నిలబెట్టుకుంటోందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## దానిమ్మ పండు రక్తహీనతకు రక్షణ, శక్తికి నిలయం



**డెస్క్,** ఆరోగ్యానికి మేలు చేసే పండు దానిమ్మ పండు తెలుగు రాష్ట్రాల్లో విస్తృతంగా వినియోగించే పోషకాహార పండ్లలో ఒకటిగా గుర్తింపు పొందింది. ఎర్రగా మెరిసే గింజలతో కనిపించే ఈ పండు రుచితో పాటు ఆరోగ్య ప్రయోజనాల వల్ల ప్రత్యేక స్థానం సంపాదించిందని నిపుణులు చెబుతున్నారు. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు అందరికీ అనుకూలమైన పండుగా ఇది ప్రసిద్ధి చెందిందని పేర్కొంటున్నారు. రక్తహీనత నివారణలో కీలకం దానిమ్మలో ఐరన్, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండటంతో రక్తహీనత సమస్య తగ్గించడంలో సహాయపడుతుందని వైద్యులు చెబుతున్నారు. రక్తంలో హీమోగ్లోబిన్ స్థాయిలను మెరుగుపరచడంలో ఇది తోడ్పడుతుందని పేర్కొంటున్నారు. అలసటగా అనిపించే వారికి దానిమ్మ రసం ఉపశమనంగా పనిచేస్తుందని సూచిస్తున్నారు.గుండె ఆరోగ్యం, జీర్ణక్రియకు మేలు దానిమ్మలో ఉండే యాంటీఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో సహాయపడతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. జీర్ణక్రియ మెరుగుపడటంలో కూడా ఇది ఉపయోగపడుతుందని పేర్కొంటున్నారు. రోగనిరోధక శక్తిని పెంచడంలో దానిమ్మ కీలక పాత్ర పోషిస్తుందని అంటున్నారు. పరిమిత మోతాదులో వినియోగం అవసర దానిమ్మ ఆరోగ్యకరమైనదే అయినప్పటికీ, అధిక మోతాదులో తీసుకోవడం అవసరం లేదని వైద్యులు సూచిస్తున్నారు. తాజాగా కోసి తినడం లేదా తాజాగా తీసిన రసాన్ని వినియోగించడం మంచిదని పేర్కొంటున్నారు. సమతుల్య ఆహారంలో భాగంగా దానిమ్మను చేర్చుకుంటే రుచితో పాటు శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## సబ్జా గింజలు చల్లదనం, జీర్ణక్రియకు సహజ మిత్రం



**డెస్క్,** సాంప్రదాయ పానీయాల్లో వినియోగం సబ్జా గింజలు (తుక్మరియా గింజలు) వేసవి కాలంలో పానీయాల్లో విస్తృతంగా వినియోగించే చిన్న గింజలుగా గుర్తింపు పొందాయి. నీటిలో నానబెట్టినప్పుడు ఉబ్బి పారదర్శక పొర ఏర్పడటం వీటి ప్రత్యేకతగా చెప్పబడుతోంది. ఫలూదా, శర్బత్, నిమ్మరసం వంటి పానీయాల్లో వీటిని కలిపి తాగడం సాధారణమని గృహిణులు చెబుతున్నారు. శరీరానికి చల్లదనం సబ్జా గింజలు శరీరానికి సహజ చల్లదనం ఇస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. వేసవిలో వేడి కారణంగా వచ్చే దాహం, అలసట తగ్గించడంలో ఇవి సహాయపడతాయని పేర్కొంటున్నారు. నీటిలో నానబెట్టిన గింజలు తాగితే శరీర ఉష్ణోగ్రత సమతుల్యంలో ఉండటానికి తోడ్పడతాయని సూచిస్తున్నారు. జీర్ణక్రియ, బరువు నియంత్రణకు మేలు సబ్జా గింజల్లో ఫైబర్ అధికంగా ఉండటంతో జీర్ణక్రియ మెరుగుపడుతుందని నిపుణులు చెబుతున్నారు. మలబద్ధకం సమస్య తగ్గించడంలో కూడా ఇవి ఉపయోగపడతాయని పేర్కొంటున్నారు. ఎక్కువసేపు తృప్తి కలిగించే గుణం ఉండటంతో బరువు నియంత్రణలో ఉన్నవారికి ఇవి ఉపయుక్తమని సూచిస్తున్నారు. వినియోగంలో జాగ్రత్తలు సబ్జా గింజలను నేరుగా తినకుండా ముందుగా నీటిలో కనీసం కొంతసేపు నానబెట్టాలని వైద్యులు సూచిస్తున్నారు. అధిక మోతాదులో తీసుకోవడం మంచిది కాదని హెచ్చరిస్తున్నారు. రోజుకు ఒకటి లేదా రెండు చెంచాలు సరిపోతాయని పేర్కొంటున్నారు. సరైన విధంగా, పరిమితంగా వినియోగిస్తే సబ్జా గింజలు ఆరోగ్యానికి మేలు చేసే సహజ ఆహారంగా నిలుస్తాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## తులసి ఆకు ఆధ్యాత్మికతకు చిహ్నం
## ఆరోగ్యానికి సహజ ఔషధం



**డెస్క్,** ఇంటి ఆవరణలో పవిత్ర స్థానం తులసి మొక్క ప్రతి ఇంటి ఆవరణలో కనిపించే పవిత్రమైన మొక్కగా భావించబడుతుందని పెద్దలు చెబుతున్నారు. హిందూ సంప్రదాయంలో తులసిని ఆధ్యాత్మికంగా పూజించడమే కాకుండా, ఆరోగ్య పరంగా కూడా ఎంతో ప్రాముఖ్యత ఉన్నదిగా గుర్తించారు. ఉదయం తులసి చెట్టు చుట్టూ ప్రదక్షిణలు చేసే ఆచారం గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ కొనసాగుతోందని పేర్కొంటున్నారు. ఔషధ గుణాల సమృద్ధి తులసి ఆకుల్లో యాంటీబ్యాక్టీరియల్, యాంటీవైరల్ గుణాలు ఉన్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటి సమస్యలకు తులసి కషాయం ఉపశమనంగా పనిచేస్తుందని పేర్కొంటున్నారు. రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా తులసి సహాయపడుతుందని సూచిస్తున్నారు. మానసిక ప్రశాంతతకు మేలు తులసి ఆకులను టీగా తీసుకోవడం వల్ల ఒత్తిడి తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. శరీరానికి చల్లదనం ఇవ్వడంలో, జీర్ణక్రియ మెరుగుపరచడంలో కూడా ఇది సహాయపడుతుందని పేర్కొంటున్నారు. సహజ ఔషధంగా తులసి ఉపయోగకరమని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు. పరిమిత మోతాదులో వినియోగం అవసరం తులసి ఆకులు ఆరోగ్యానికి మేలు చేసినప్పటికీ, అధికంగా తీసుకోవడం మంచిది కాదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. రోజుకు కొన్ని ఆకులు సరిపోతాయని సూచిస్తున్నారు. శుభ్రంగా కడిగి వినియోగిస్తే పూర్తి ప్రయోజనం పొందవచ్చని పేర్కొంటున్నారు. తులసి ఆకు సంప్రదాయం, ఆరోగ్యం రెండింటికీ ప్రతీకగా నిలుస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# ఉద్యోగులకు అదిరిపోయే కానుక..





**తిరువనంతపురం** సంస్థ అభివృద్ధికి కృషి చేసిన ఉద్యోగులను ప్రోత్సహించేందుకు సాధారణంగా బోనస్‌లు, బహుమతులు అందించడం మనం చూస్తుంటాం. అయితే కేరళకు చెందిన హైలైట్ గ్రూప్ మాత్రం భిన్నంగా ఆలోచించి తమ ఉద్యోగులకు విలాసవంతమైన కార్లను కానుకగా అందించి అందరి దృష్టిని ఆకర్షించింది. సంస్థ స్థాపనకు ముప్పై సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ ప్రత్యేక నిర్ణయం తీసుకుంది.సంస్థలో ప్రారంభం నుంచి పనిచేస్తూ అభివృద్ధికి తోడ్పడిన 47 మంది ఉద్యోగులకు మొత్తం రూ.20 కోట్ల విలువైన కార్లను అందించింది. ఈ నిర్ణయం ఉద్యోగులకు ఆశ్చర్యాన్ని కలిగించడమే కాకుండా, సంస్థపై వారి అనుబంధాన్ని మరింత పెంచిందని తెలుస్తోంది. దీర్ఘకాలంగా సంస్థతో కలిసి పనిచేసిన వారి సేవలను గుర్తించి ఈ బహుమతులు అందించినట్లు సంస్థ యాజమాన్యం తెలిపింది.కేరళలో వ్యాపార రంగంలో ముందంజలో ఉన్న ఈ సంస్థ, ఉద్యోగుల కృషి వల్లే ఈ స్థాయికి చేరుకున్నామని పేర్కొంది. సంస్థ ప్రారంభ దశ నుంచి కష్టకాలాల్లోనూ తమతో పాటు నిలిచిన వారికి కృతజ్ఞతగా ఈ కానుకలు అందించామని తెలిపింది. కార్యక్రమం సందర్భంగా ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేస్తూ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.ఉద్యోగులకు అందించిన కార్లలో రేంజ్ రోవర్, ల్యాండ్ రోవర్, టాటా మోటార్స్ తయారు చేసిన వాహనాలు, అలాగే ఆడి, కియా, హ్యుందాయ్, స్కోడా సంస్థల వాహనాలు ఉన్నాయి. వివిధ ధరల విభాగాలకు చెందిన ఈ కార్లు ఉద్యోగుల సేవా కాలం, బాధ్యతల ఆధారంగా అందించినట్లు సమాచారం.ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తే సంస్థలు మరింత అభివృద్ధి సాధిస్తాయని ఈ ఘటన మరోసారి నిరూపించింది. ప్రస్తుతం ఈ వార్త వ్యాపార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# మీ బీఎస్ఎన్ఎల్ నంబర్ నిలిచిపోయిందా?





**న్యూఢిల్లీ** ప్రభుత్వ ఆధ్వర్యంలో పనిచేస్తున్న టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ వినియోగదారులకు ఊరటనిచ్చే కొత్త సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. చాలా కాలంగా ఉపయోగించని కారణంగా నిలిచిపోయిన మొబైల్ సంఖ్యలను మళ్లీ వినియోగంలోకి తీసుకురావడానికి తక్కువ ఖర్చుతో దీర్ఘకాల చెల్లుబాటు కలిగిన పథకాన్ని ప్రవేశపెట్టింది. ముఖ్యంగా రెండో సిమ్‌గా ఉపయోగించే వినియోగదారులకు ఇది ఉపయోగకరంగా మారనుంది.ఈ పథకం ద్వారా మూడు నెలల పాటు సంఖ్యను చురుకుగా ఉంచుకునే అవకాశం ఉంటుంది. ఒకేసారి ఎక్కువ మొత్తాన్ని ఖర్చు చేయకుండా, రోజుకు చాలా తక్కువ వ్యయంతో సేవలను కొనసాగించవచ్చు. ఎక్కువగా మాట్లాడటానికి కాకుండా అవసరమైన సందర్భాల్లో మాత్రమే ఉపయోగించే వారికి ఇది అనుకూలంగా ఉంటుంది.ఈ పథకంలో దేశవ్యాప్తంగా ఎక్కడి నుంచైనా అదనపు చార్జీలు లేకుండా మాట్లాడే సౌకర్యం కల్పించారు. అలాగే ప్రతి రోజు నిర్దిష్ట సంఖ్యలో సందేశాలను పంపుకునే అవకాశం కూడా ఉంటుంది. అంతర్జాల వినియోగానికి పరిమిత పరిమాణాన్ని మొత్తం చెల్లుబాటు కాలంలో ఎప్పుడైనా ఉపయోగించుకోవచ్చు. రోజువారీ పరిమితి లేకపోవడం వల్ల అవసరానికి అనుగుణంగా వినియోగించుకోవచ్చు.ఇటీవల కాలంలో సంస్థ దేశవ్యాప్తంగా సేవల మెరుగుదలకు చర్యలు చేపడుతోంది. కొత్త ప్రసార స్థంభాలను ఏర్పాటు చేస్తూ సేవల విస్తరణపై దృష్టి పెట్టింది. భవిష్యత్తులో మరింత వేగవంతమైన కొత్త తరహా సేవలను అందించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని సంస్థ వర్గాలు పేర్కొంటున్నాయి. సేవల నాణ్యత పెంపు కోసం కేంద్ర ప్రభుత్వం కూడా ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు సమాచారం.పాత సంఖ్యను వదులుకోవద్దనుకునే వారు, తక్కువ ఖర్చుతో దీర్ఘకాలం ఉపయోగించాలనుకునే వారు ఈ పథకాన్ని ఎంపిక చేసుకునే అవకాశం ఉంది. పెరుగుతున్న పోటీ నేపథ్యంలో వినియోగదారులను ఆకర్షించేందుకు ఇతర టెలికాం సంస్థలు కూడా ఇలాంటి దీర్ఘకాల పథకాలను ప్రవేశపెడుతున్నాయి. ఈ నేపథ్యంలో తక్కువ ధరతో అందుబాటులోకి వచ్చిన ఈ సదుపాయం వినియోగదారుల దృష్టిని ఆకర్షిస్తోంది.

# లీటర్ పెట్రోలు కేవలం రూ.2కే..




**న్యూఢిల్లీ** దేశంలో పెట్రోలు, డీజిల్ ధరలు అధికంగా కొనసాగుతున్న నేపథ్యంలో ఇంధన ధరలపై ప్రజల్లో చర్చ మళ్లీ మొదలైంది. ఒకవైపు లీటర్ పెట్రోలు ధర రూ.100కు పైగా ఉండగా, మరికొన్ని దేశాల్లో మాత్రం అత్యంత తక్కువ ధరకే లభించడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. కొన్ని దేశాల్లో లీటర్ పెట్రోలు ధర భారత కరెన్సీలో కేవలం రూ.2 నుంచి రూ.3 మధ్య ఉండటం విశేషంగా మారింది. ప్రపంచంలోనే అత్యంత చౌకగా పెట్రోలు లభించే దేశంగా లిబియా నిలుస్తోంది. అక్కడ లీటర్ పెట్రోలు ధర సుమారు రూ.2 వరకు మాత్రమే ఉంటుంది. చమురు ఉత్పత్తి ఎక్కువగా ఉండటం, ప్రభుత్వ ప్రోత్సాహకాలు ఉండటం వంటి కారణాల వల్ల అక్కడ ధరలు చాలా తక్కువగా కొనసాగుతున్నాయి. ఇదే విధంగా ఇరాన్ లో కూడా పెట్రోలు ధరలు అత్యంత తక్కువగా ఉన్నాయి. అక్కడ లీటర్ పెట్రోలు ధర సుమారు రూ.2.50 వరకు ఉండటం గమనార్హం.ఈ జాబితాలో వెనిజులా కూడా ముందంజలో ఉంది. అక్కడ పెట్రోలు ధరలు ప్రపంచంలోనే తక్కువ స్థాయిలో ఉండటానికి ప్రధాన కారణం భారీ స్థాయిలో చమురు నిల్వలు ఉండటమేనని నిపుణులు చెబుతున్నారు. అలాగే అంగోలా లో కూడా ఇతర దేశాలతో పోలిస్తే తక్కువ ధరకే పెట్రోలు లభిస్తోంది. కువైట్ లో కూడా చమురు ఉత్పత్తి అధికంగా ఉండటంతో ఇంధన ధరలు తక్కువగా కొనసాగుతున్నాయి.ఇక భారతదేశం విషయానికి వస్తే, ఇక్కడ పెట్రోలు ధరలు ఎక్కువగా ఉండటానికి పలు కారణాలు ఉన్నాయి. దేశీయంగా చమురు ఉత్పత్తి పరిమితంగా ఉండటంతో ముడి చమురును విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. అదనంగా రవాణా ఖర్చులు, పన్నులు, ఇతర చార్జీలు కూడా ధరలపై ప్రభావం చూపుతున్నాయి. ఈ కారణాల వల్లే దేశంలోని పలు ప్రాంతాల్లో పెట్రోలు ధరలు రూ.100కు పైగా కొనసాగుతున్నాయి.ఇంధన ధరల పెరుగుదల కారణంగా ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారిస్తున్నారు. ముఖ్యంగా విద్యుత్ వాహనాల కొనుగోలు పెరుగుతుండటం దీనికి ఉదాహరణగా చెప్పవచ్చు. మరోవైపు చమురు ఉత్పత్తి అధికంగా ఉండే దేశాలు సబ్సిడీలు అందించడం వల్ల అక్కడి ప్రజలకు తక్కువ ధరలకు ఇంధనం అందుతోంది.భవిష్యత్తులో అంతర్జాతీయ చమురు ధరలు, ప్రభుత్వ విధానాలు, పన్నుల మార్పులు వంటి అంశాలపై ఆధారపడి దేశంలో ఇంధన ధరల్లో మార్పులు వచ్చే అవకాశముందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# కొత్త ఆధార్ దరఖాస్తుపై కేంద్రం కీలక ప్రకటన..




**న్యూఢిల్లీ** దేశవ్యాప్తంగా ఆధార్ సేవలను మరింత సులభతరం చేయాలనే లక్ష్యంతో ప్రారంభించిన కొత్త ఆధార్ దరఖాస్తుకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. తక్కువ కాలంలోనే రికార్డు స్థాయిలో వినియోగదారులు దరఖాస్తును పొందడం విశేషంగా మారింది. ఆధార్ వివరాలను సులభంగా చూడడం, సవరించుకోవడం, భద్రతగా నిర్వహించుకోవడం వంటి సౌకర్యాలు అందుబాటులో ఉండటంతో ప్రజలు పెద్ద సంఖ్యలో దీనిని వినియోగిస్తున్నారు.భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థగా పనిచేస్తున్న UIDAI గత నెలలో ఈ కొత్త ఆధార్ దరఖాస్తును ప్రారంభించింది. కేంద్ర సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ దీనిని అధికారికంగా ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ప్రారంభమైన కొద్ది రోజుల్లోనే లక్షల సంఖ్యలో ప్రజలు దీనిని వినియోగించడం ప్రారంభించారు.ఇప్పటివరకు కోట్ల సంఖ్యలో దరఖాస్తు పొందినట్లు అధికారులు తెలిపారు. లక్షలాది మంది తమ మొబైల్ సంఖ్యలను ఈ దరఖాస్తు ద్వారా సవరించుకున్నారు. ఆధార్ వివరాలను ఎక్కడి నుంచైనా మార్చుకునే అవకాశం ఉండటం, అవసరమైతే వివరాలను తాత్కాలికంగా మూసివేయడం లేదా తిరిగి ప్రారంభించడం వంటి భద్రతా సౌకర్యాలు అందుబాటులో ఉండటం దీనికి ప్రధాన కారణంగా పేర్కొంటున్నారు.జనవరి చివరి వారంలో ప్రజలకు అందుబాటులోకి వచ్చిన ఈ సేవకు ప్రతిరోజూ భారీగా వినియోగం నమోదవుతోంది. ఆధార్ సేవలను డిజిటల్ విధానంలో భద్రతతో అందించాలనే లక్ష్యానికి ప్రజలు చూపుతున్న నమ్మకానికి ఇదే నిదర్శనమని అధికారులు తెలిపారు. వ్యక్తిగత సమాచార రక్షణకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు వినియోగదారుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సేవను రూపొందించినట్లు వెల్లడించారు.ఈ దరఖాస్తు ద్వారా ముఖ గుర్తింపు ఆధారిత ధృవీకరణ, ఒకే సారి ఆధార్ వివరాల భద్రత నియంత్రణ, సంకేత రూపంలో వివరాల పంపకం, ఆధార్ ప్రతిని పొందడం వంటి అనేక సౌకర్యాలు ఉన్నాయి. మొబైల్ సంఖ్య, చిరునామా వంటి వివరాలను సులభంగా సవరించుకునే అవకాశం ఉండటం వల్ల ఆధార్ కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గింది.ఇప్పటివరకు లక్షల సంఖ్యలో వినియోగదారులు తమ బయోమెట్రిక్ వివరాలను భద్రపరిచే సౌకర్యాన్ని ఉపయోగించుకోగా, మరెందరో ఆధార్ ప్రతులను పొందినట్లు సమాచారం. ఈ కొత్త సేవ ప్రారంభం తర్వాత ఆధార్ కేంద్రాల వద్ద రద్దీ తగ్గి, ప్రజలకు సమయం ఆదా అవుతోందని అధికారులు తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలను ఈ దరఖాస్తులో చేర్చే అవకాశముందని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఆధార్ సేవలను పూర్తిగా డిజిటల్ విధానంలో అందుబాటులోకి తీసుకురావాలనే కేంద్ర ప్రభుత్వ లక్ష్యంలో ఇది కీలక అడుగుగా భావిస్తున్నారు.

## 'ది కేరళ స్టోరీ 2' ట్రైలర్‌పై దుమారం




**హైదరాబాద్,** 2023లో విడుదలై దేశవ్యాప్తంగా చర్చకు దారితీసిన ది కేరళ స్టోరీ చిత్రానికి కొనసాగింపుగా రూపొందుతున్న ది కేరళ స్టోరీ 2: గోస్ బియాండ్ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. ఫిబ్రవరి 27న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్ తాజాగా విడుదల కాగా, సామాజిక మాధ్యమాల్లో పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. మొదటి భాగం మాదిరిగానే ఈసారి కూడా కథలో వివాదాస్పద అంశాలను ప్రధానంగా చూపించినట్లు ట్రైలర్ ద్వారా స్పష్టమవుతోంది. దేశ భవిష్యత్తు, మత మార్పిడులు, సామాజిక ఉద్రిక్తతలకు సంబంధించిన అంశాలను కథలో భాగంగా చూపించడంతో విభిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ట్రైలర్‌లోని కొన్ని సంభాషణలు, తీవ్రంగా చిత్రీకరించిన దృశ్యాలు ప్రస్తుతం తీవ్ర చర్చకు కారణమయ్యాయి. దర్శకుడు కామాఖ్య నారాయణ్ సింగ్ ఈసారి కథను ఒక రాష్ట్రానికి మాత్రమే పరిమితం చేయకుండా ఇతర ప్రాంతాలకు విస్తరించినట్లు తెలుస్తోంది. నిర్మాత విపుల్ అమృత్‌లాల్ షా నిర్మించిన ఈ చిత్రంలో ఉల్కా గుప్తా, అదితి భాటియా, ఐశ్వర్య ఓజా ప్రధాన పాత్రల్లో నటించారు. ట్రైలర్‌లో చూపించిన కొన్ని కఠిన దృశ్యాలపై ముఖ్యంగా కేరళకు చెందిన నెటిజన్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సన్నివేశాలు ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని చూపించారని విమర్శలు వినిపిస్తున్నాయి. మరోవైపు, సమాజంలోని సమస్యలను ధైర్యంగా ప్రస్తావించిందంటూ చిత్రాన్ని సమర్థించే వర్గం కూడా ఉంది. ఇలా విడుదలకు ముందే వివాదాల మధ్య నిలిచిన ఈ సినిమా, విడుదల అనంతరం మరింత చర్చకు దారితీసే అవకాశముందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

## యశ్ 'టాక్సిక్' మూవీ కథ రివీల్




**హైదరాబాద్,** కన్నడ సూపర్ స్టార్ యశ్ హీరోగా నటిస్తున్న టాక్సిక్ సినిమాకు సంబంధించిన కథా నేపథ్యం తాజాగా వెలుగులోకి వచ్చినట్లు సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది. యశ్ ఇప్పటివరకు చేసిన మాస్ యాక్షన్ చిత్రాలకు భిన్నంగా ఈ సినిమా డార్క్ యాక్షన్ కథతో రూపొందుతున్నట్లు సమాచారం. 1940 నుంచి 1970 మధ్య కాలంలో గోవా నేపథ్యంలో సాగే ఈ కథలో సముద్ర తీరాల వెనుక దాగి ఉన్న అండర్‌వర్ల్డ్ ప్రపంచం, నేర సామ్రాజ్యాలు, రాజకీయ కుట్రలు, రక్తపాతం ప్రధాన అంశాలుగా ఉండనున్నట్లు తెలుస్తోంది. సాధారణ వ్యక్తిగా ప్రారంభమైన కథానాయకుడు తన భయాన్ని శక్తిగా మార్చుకుని ఎలా పెద్ద నేర సామ్రాజ్యాన్ని నిర్మించుకుంటాడనే ప్రయాణమే ఈ చిత్రానికి కేంద్రబిందువుగా చెప్పబడుతోంది. పీరియాడిక్ నేపథ్యం, భారీ నిర్మాణ విలువలు, సహజంగా కనిపించే యాక్షన్ దృశ్యాలు ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణలుగా ఉండనున్నాయని సినీ వర్గాలు పేర్కొంటున్నాయి. యశ్ కెరీర్‌లోనే భిన్నమైన శైలిలో రూపొందుతున్న ఈ చిత్రం ఆయన నటనలో కొత్త కోణాన్ని చూపిస్తుందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై అభిమానుల్లో ఇప్పటికే భారీ ఆసక్తి నెలకొంది. విడుదల తేదీపై అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నప్పటికీ, ఈ సినిమా కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## భారత్‌కు షాక్ అంతర్జాతీయ క్రికెట్ పోటీలు ఆస్ట్రేలియాకు మారనున్నాయా!



**న్యూఢిల్లీ** భారత్–పాకిస్థాన్ మధ్య కొనసాగుతున్న రాజకీయ ఉద్రిక్తతల ప్రభావం క్రమంగా క్రీడారంగంపై కూడా పడే సూచనలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే పెద్ద క్రికెట్ పోటీల ఆతిథ్యంపై మార్పులు చోటుచేసుకునే అవకాశాలపై క్రీడా వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా అభిమానులను ఆకర్షించే ప్రతిష్ఠాత్మక పోటీల నిర్వహణకు సంబంధించి భద్రత, దేశాల మధ్య సంబంధాలు, ప్రయాణ సౌకర్యాలు వంటి అంశాలు కీలకంగా మారుతున్న నేపథ్యంలో ఈ అంశం ప్రాధాన్యం సంతరించుకుంది. పెద్ద స్థాయి అంతర్జాతీయ పోటీల నిర్వహణలో భద్రతా పరిస్థితులు అత్యంత కీలకంగా మారుతున్నాయి. జట్లు, అధికారులు, ప్రసార బృందాలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొనేందున చిన్న అంశాలు కూడా పెద్ద ప్రభావం చూపే అవకాశం ఉందని క్రీడా విశ్లేషకులు చెబుతున్నారు. దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగిన సందర్భాల్లో నిర్వహణలో ఇబ్బందులు తలెత్తే అవకాశముందని, అందుకే ముందస్తు జాగ్రత్త చర్యలపై చర్చ జరుగుతుందని సమాచారం. మరోవైపు భారత క్రికెట్ నియంత్రణ మండలి కూడా పరిస్థితులను సమీక్షిస్తున్నట్లు తెలిసింది. భారత్‌లో ఉన్న ఆధునిక మైదానాలు, విస్తృత ప్రేక్షకాదరణ, ప్రసార ఆదాయం వంటి అంశాలు దృష్ట్యా ఆతిథ్య హక్కులు మార్పు చెందడం సులభం కాదని కొందరు భావిస్తున్నారు. అయితే తుది నిర్ణయం పూర్తిగా అంతర్జాతీయ మండలి చేతుల్లోనే ఉంటుందని క్రీడా వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ వార్త వెలుగులోకి వచ్చిన తర్వాత క్రికెట్ అభిమానుల్లో ఆసక్తి, ఆందోళన రెండూ కనిపిస్తున్నాయి. స్వదేశంలో ప్రపంచ స్థాయి పోటీలను ప్రత్యక్షంగా వీక్షించాలని ఎదురుచూస్తున్న అభిమానులకు ఇది నిరాశ కలిగించే అంశంగా మారింది. అధికారిక ప్రకటన వెలువడే వరకు స్పష్టత రాకపోయినా, రాబోయే రోజుల్లో ఈ అంశంపై మరింత చర్చ జరిగే అవకాశముందని క్రీడా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## సూపర్ 8లో టీమిండియా ప్రత్యర్థులు ఫిక్స్
## మ్యాచ్‌ల పూర్తి జాబితా



ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026లో టీమిండియా లీగ్ స్టేజి లో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే ..అద్భుత ప్రదర్శనతో సూపర్ 8కు అర్హత సాధించింది. గ్రూప్ దశలో వరుసగా మూడు విజయాలు సాధించిన భారత్ జట్టు సూపర్ ఫేమ్ తో అజేయంగా కొనసాగుతు,భారత్ మొదటి మ్యాచ్ ఫిబ్రవరి 7న ఖూూపై విజయంతో ప్రారంభించింది. తరువాత ఫిబ్రవరి 12న నమీబియాపై భారీ విజయాన్ని నమోదు చేసింది. ఆ తర్వాత ఫిబ్రవరి 15న చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్ పై ఘన విజయం సాధించి గ్రూప్–ూలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. గ్రూప్ దశలో చివరి మ్యాచ్‌ను నెదర్లాండ్స్‌తో తలపడి గెలిచింది . ఈ మ్యాచ్ తర్వాత భారత్ సూపర్–8 పోటీలపై దృష్టి పెట్టనుంది. ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026లో సూపర్ 8లో భారత్ గ్రూప్–1లో ఉంది. ఈ గ్రూప్‌లో భారత్‌తో పాటు వెస్టిండీస్, జింబాబ్వే, సౌతాఫ్రికా వంటి బలమైన జట్లు ఉన్నాయి. సూపర్–8లో టాప్–2 లో నిలిచిన రెండు జట్లు సెమీఫైనల్ కు అర్హత సాధిస్తాయి. సూపర్ 8లో భారత్ మూడు కీలక మ్యాచ్‌లు ఆడనుంది. సూపర్–8లో టీమిండియా షెడ్యూల్:

- ♦ ఫిబ్రవరి 22 – భారత్ జం దక్షిణాఫ్రికా (అహ్మదాబాద్)
- ♦ ఫిబ్రవరి 26 – భారత్ జం జింబాబ్వే(చెన్నై)
- ♦ మార్చి 1 – భారత్ జం వెస్టిండీస్ (కోల్‌కతా).

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,** Email:Mana vaartha tg. Daily@gmail.com